ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం


తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 03 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 94
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల బాదుడు!

**అమల్లోకి ట్రంప్ ప్రతీకార సుంకాలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(సాక్ష్యం): భారత్ సహా కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలపై అమెరికా విధించే ప్రతీకార సుంకాలు బుధవారం నుంచి అమలు కానున్నాయి. ఇందులో ఎలాంటి మినహాయింపుల్లేవని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. టారిఫ్‌ల ప్రారంభం నేపథ్యంలో అమెరికాకు విమోచన దినంగా ట్రంప్ అభివర్ణించారు. చాలా ఏళ్లుగా ప్రపంచ దేశాలతో

మిగతా 2 లో..



## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

**ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఆదేశాలు**

హైదరాబాద్,ఏప్రిల్2(సాక్ష్యం): తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ

మిగతా 2 లో..

బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర బీసీ సంఘాలు ధర్నా చేపట్టాయి. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు బీసీ పోరు గర్జన ధర్నాలో పాల్గొని బీసీలకు న్యాయం జరగడంపై పోరాటం చేయాలని బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. కులగణన జరపాలని, మహిళా రిజర్వేషన్లలో 33 శాతం బీసీ మహిళా నేతలకు సబ్ కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే తదితరులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ జంతర్ వద్ద నిర్వహించిన బీసీ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన అనంతరం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ ఆమోదం లభించింది. కేంద్రం దాన్ని ఆమోదించి అమలు చేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# తెలంగాణలో బీసీ బిల్లును ఆమోదించండి

**రాహుల్ ఆదేశాల మేరకు బీసీ కులగణన**

**గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడంలేదు**

- మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డు వేయొద్దు
- జంతర్‌మంతర్ బీసీ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(సాక్ష్యం): బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న

మిగతా 3 లో..

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలేవి?



**చర్యలు తీసుకోకపోయినా చూస్తూ కూర్చోవాలా?**

**కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా?**

**లాయర్ ముకుల్ రోహత్గీని ప్రశ్నించిన సుప్రీం**

**స్పీకర్ విశేషాధికారాలను కోర్టులు హరించలేవు**

**సభాపతి నిర్ణయం తీసుకున్నాకే జ్యుడిషియల్ సమీక్ష**

**అసెంబ్లీ స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలి**

**సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించలేం**

- సుప్రీంలో ముకుల్ రోహిత్గి కీలక వాదనలు
- పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీంలో వాదనలు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(సాక్ష్యం): తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు సుప్రీంకోర్టులో మరోసారి విచారణకు వచ్చింది. ఇదివరకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరపు లాయర్ల వాదనలు విన్నది. బుధవారం నాడు స్పీకర్ తరపున లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. స్పీకర్ చర్యలు తీసుకోవాలని సైతం ధర్మాసనం ఆదేశించలేదా, ఫిరాయింపుల అంశంపై స్పీకర్ చర్యలు తీసుకోకున్నా తాము చూస్తూ ఉండిపోవాలా అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. నేటి ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించింది. సకాలంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సూచించలేమా అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే కోర్టులో పిటిషన్ వేశారని ముకుల్ రోహత్గీ తెలిపారు. స్పీకర్ కు దీనిపై ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వకుండా, ఒక పిటిషన్ తరువాత మరో పిటిషన్ వేస్తూ పోయారని సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా ఉంటాయని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఇప్పటికే ఏడాది ముగిసింది, మరో నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా.. ఇలాగే చూస్తూ ఉండిపోవాలా అని ముకుల్ రోహత్గీని ప్రశ్నించారు. పిటిషనర్ల ఇష్టానుసారం అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకోరని, గత ఏడాది మార్చి 18న పిటిషనర్లు స్పీకర్ కు ఫిర్యాదు చేయగా.. ఈ జనవరి 16న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని ముకుల్ రోహత్గీ అన్నారు. ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అంటూ ధర్మాసనం సెటైర్లు వేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా, ఎందుకు జాప్యం జరిగిందని స్పీకర్ కు, తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే నోటీసులు ఇచ్చింది. కాగా తెలంగాణలో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయిన ఎమ్మెల్యేల కేసులో ఈ రోజు సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఈ అనర్హత వేటు విషయమై

మిగతా 3 లో..

# లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు



- సభలో వాడీవేడీగా చర్చ..
- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్2(సాక్ష్యం): వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై

మిగతా 2 లో..

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

**నేటికి వాయిదా వేసిన హైకోర్టు**

**ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు**



హైదరాబాద్,ఏప్రిల్2(సాక్ష్యం): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు

మిగతా 2 లో..


# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

**రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు**

**మెదక్, నిజామాబాద్ నేతలకు కేసీఆర్ సూచన**

**మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ**

**బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు**



గజ్వేల్,ఏప్రిల్2(సాక్ష్యం): భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు-చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు,

మిగతా 2 లో..

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

**పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(సాక్ష్యం): ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసేందుకు తలపెట్టిన ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకరించింది. భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు రావడంపై జిల్లా వాసుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పరిగణలోకి

మిగతా 2 లో..



## శాంతి చర్చలకు మేం సిద్ధం

- ఐదు రాష్ట్రాల్లో హత్యాకాండను తక్షణమే ఆపాలి
- శాంతి చర్చలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి
- బలగాలను బ్యారక్ లకే పరిమితం చేయాలి
- మావోయిస్టు పార్టీ సంచలన లేఖ
- కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదల

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 2 (సాక్ష్యం న్యూస్): గత కొద్దిరోజులుగా కేంద్ర బలగాలు మావో యిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నా యి. మొత్తం ఐదు రాష్ట్రాల్లోని అభయారణ్యా ల్లో జల్లె డపడుతూ వారిపై విరుచుకుపడుతోన్న విష యం తెలిసిందే. ఇప్పటికే పదుల సంఖ్యలో ఎన్ కౌంటర్లు జరుగగా వందలాది మంది

మిగతా 2 లో..



# సంపాదకీయం

## కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరిగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ది జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్దిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్ఠానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷–కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యామ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ పాల్గొన్నారు.



## భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల బాదుడు!

మొదటిపేజీ తరువాయి..

ఉదారంగా వ్యవహరించామన్న ట్రంప్, చరిత్రలో ఏ దేశాన్నీ దోచుకోని విధంగా అవి అమెరికాను దోచుకున్నాయని మండిపడ్డారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ 100శాతం సుంకాలు వసూలు చేస్తోందని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ అన్నారు. అమెరికాపై అత్యధిక సుంకాలు వసూలు చేస్తున్న దేశాల జాబితాను కరోలిన్ మీడియాకు చూపించారు. ఆయా దేశాలు చాలా కాలంగా అమెరికాను టారిఫ్‌ల రూపంలో పీల్చేస్తూ, అన్యాయమైన వాణిజ్య విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. అమెరికా డెయిరీ ఉత్పత్తులపై ఐరోపా సమాఖ్య 50శాతం, బియ్యంపై జపాన్ 700 శాతం, వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ 100 శాతం, ఆల్కహాల్ పానియాలపై 150 శాతం, బటర్, చీజ్‌పై కెనడా 300 శాతం టారిఫ్ వసూలు చేస్తున్నాయని వెల్లడించారు. తమ ఉత్పత్తులను ఆయా మార్కెట్లకు పంపించడం అసాధ్యంగా మారిందన్న కరోలిన్, అమెరికన్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించేందుకు ఇదే సమయమన్నారు. అమెరికా నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న మందులపై 10 శాతం పన్ను పడుతోంది. అందువల్ల భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న ఔషధాలపై 10 శాతం పన్ను పడొచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ట్రంప్ నిర్ణయంతో అమెరికా ఫైనాన్షియల్ మార్కెట్లు, వ్యాపారాల్లో అనిశ్చితి నెలకొనవచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రొసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్దంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించింది. పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం, పౌర టర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ , ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఏఐఎఫ్ డైరెక్టర్ లేఖ రాసింది. మరోవైపు.. వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు అడ్డంకులు తొలగిపోయిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు ఉండకూడదనే నిబంధన రద్దయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (హెచ్ఏఐఎల్)ను నిర్వహిస్తున్న జీఎంఆర్ సంస్థతో ఒప్పందం అనంతరం ఈ నిర్ణయం జరిగిందని పేర్కొన్నది. రాష్ట్రంలో మరో రెండు విమానాశ్రయలు నిర్మాణం కానుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు

మొదటిపేజీ తరువాయి..

విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దోవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

### సమయాన్ని పొడిగించిన యాజమాన్యం


హైదరాబాద్, ఏప్రిల్2(సాక్ష్యం): హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.



## శాంతి చర్చలకు మేం సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

మావోయి స్టులు ప్రాణాలను కోల్పోయారు. ఈ క్రమంలో నేే కాల్పుల విరమణకు తాము సిద్ధ మంటూ శాంతి చర్చలపై మావోయిస్టులు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖను విడుదల చేశారు. చర్చల కోసం సాను కూల వాతావ రణం సృష్టించాలని కోరారు. అం దుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సానుకూలంగా స్పందించాలని పేర్కొన్నారు. ఛత్తీస్ గఢ్, ఒడిశా, జార ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణలో జరుగుతున్న హత్యాకాండను తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ప్రతిపాదిస్తే, కాల్పుల విరమణను ప్రకటిస్తామని లేఖలో స్పష్టం చేశారు. 2024 జనవరిలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్ర ప్రభు త్వం, విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'కగార్' పేరుతో ప్రజలపై ప్రతిఘాతక యుద్ధాన్ని ప్రారంభించాయని లేఖలో ప్రస్తావించారు. ఆ సమ యంలో ప్రజలను మోసగించడానికి ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం/హెూంమంత్రి విజయ్ శర్మ 'తమ ప్రభుత్వం మావో యిస్టులతో చర్చలు జరపడా నికి సిద్ధమే, మావోయిస్టులు చర్చలకు రావాలి' అంటూ పదేపదే ప్రకటనలు విడుదల చేశారని తెలిపారు. ఆ సందర్భంగా తమ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ రెండు సార్లు తమ పార్టీ శాంతి చర్చలకు



సిద్ధమేనని బదులిచ్చినట్టు గుర్తు చేశారు.

### బలగాలను బ్యారక్ లకే పరిమితం చేయాలి

'కగార్' పేరుతో ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యా కాండను నిలిపివేయాలని, బస్తర్ ప్రాంతం లో మోహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సాయుధ బలగాలను బ్యారక్లకే పరిమితం చేయాలని కోరారు. సాయుధ బలగాల కొత్త క్యాంపులు ఏర్పాటును నిలిపివేయాలని ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదన పట్ల స్పందిం చకుండా, జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 నెలలుగా విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రా ల్లో, ముఖ్యంగా ఛత్తీస్గఢ్లో ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో సాయుధ బలగాలు వేలాది మందిని అరెస్టు లు చేసి అక్రమ కేసులు మోపి జైలు పాలు చేస్తున్నాయని లేఖలో అభయ్ ప్రస్తావించారు. పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థను కూలదోసి సమసమాజ స్థాపన కోసం పోరాడుతుంటే బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రజాపోరాటాలను నిర్మూలించడం కోసం తూర్పు, మధ్యభారతంలో కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడీ, పీడనల నుండి దేశంలోని పీడిత ప్రజల, పీడిత సాంఘిక సముదాయాల, పీడితజాతుల విముక్తి కోసం మా పార్టీ పోరాడుతుంటే ఆ పోరాటాలను అణచివేయడానికి పట్టణాల్లో, మైదానాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయుధ పోలీసు బలగాల్ని, ఎన్ఐఏ లాంటి ఇంటలిజెన్స్ ఏజెన్సీలను ఉపయోగించి పోరాడే ప్రజానీకంపై దాడులు చేస్తున్నాయి. ప్రజాపక్ష మేధావులపై భీమాకోరేగావ్ కుట్ర కేసును మోపి జైళ్లో బంధించాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే, దేశంలోని సకల పీడిత ప్రజలపై, పీడిత సాంఘిక సముదాయాలపై, పీడిత జాతులపై సామ్రాజ్యవాదులు, దళారీ పెట్టుబడిదార్లు, భూస్వాములు సాగించే దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా మా పార్టీ పోరాడుతుంటే, ఈ దోపిడీ పాలకవర్గాల దోపిడీ, పీడనలను సుస్థిరం చేయడానికి బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలపై కగార్ పేరుతో యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. విప్లవోద్యమ ప్రాంతాల్లో ఆదివాసీ యువతి–యువకులను సాయుధ బలగాల్లో భర్తీ చేసుకుని వారిచేతనే ఆదివాసులను హత్యలు చేయిస్తున్నాయి.

ఈ స్థితిలో ప్రజల ప్రయోజనాల కోసం మేము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమే. అందుకే శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ప్రతిపాదన చేస్తున్నాం. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ పేరుతో ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలీ), ఒడిశా, ఝార ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేస్తున్న హత్యకాండలను, నరసంహారాన్ని (జీనోసైడ్)ను నిలిపివేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపివేయాలని ప్రతిపాదిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తే మేం తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తాం.

మేము చేస్తున్న ఈ ప్రతిపాదనల ఆధారంగా శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుక రావాలని శాంతి చర్చల కమిటీకి, దేశంలోని ప్రజాపక్ష మేధావులకు, రచయితలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు, హక్కుల సంఘాలకు, ఆదివాసీ, దళిత సంఘాలకు, విద్యార్థి–యువజనులకు, పర్యావరణ కార్యకర్తలకు తదితరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో, నగరాల్లో, జిల్లా, తాలూకా కేంద్రాల్లో, యూనివర్సిటీల్లో ప్రచార క్యాంపెయిన్ ను చేపట్టాల్సిందిగా అభయ్ కోరారు.

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్దంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు.

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

### వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర
### పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త
### విచారణలో విస్తుపోయే నిజాలు

హైదరాబాద్, ఏప్రిల్2(సాక్ష్యం): వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేదించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్లు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. మొదటగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 వ క్రమంలో రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థత గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడు ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.

## రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు

### కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
### భూములను కాపాడాలన్న ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్
### ఢిల్లీ పెద్దలకు కప్పం కోసమేనని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపణ

న్యూఢిల్లీ/హైదరాబాద్,ఏప్రిల్2(సాక్ష్యం): రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం సెంట్రల్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీఆర్ఎస్‌వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు ఎమ్మెల్సీ కలిశారు. భూములను కాపాడాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని కలిశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. మానవత్వం లేకుండా కర్కషత్వంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-లో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం యూనివర్సిటీ-ని విధ్వంసం చేస్తున్నారన్నారు. భూములను కాపాడుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని.. భారత జాతీయ పక్షి నెమళ్లు కాపాడాలని ఘోషిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే.. వాటిని తాకట్టు-పెట్టి రూ.20వేలకోట్ల అప్పు తెచ్చారని.. శత్రుదేశాలపై యుద్ధం చేసినట్లు-హెచ్‌సీయూపై సీఎం, రాష్ట్ర ప్రభుత్వం దాడి చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ నీచంగా వ్యవహరిస్తున్నారని.. ఒక జింకను చంపితే ఐదేళ్ల శిక్ష సల్మాన్ ఖాన్‌కు పడితే.. వందల నెమళ్లు.. జింకలను చంపుతున్న రేవంత్‌రెడ్డికి ఎన్నేళ్ల శిక్ష పడాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. యూనివర్సిటీ- విధ్వంసంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బతకొద్దా? అంటూ నిలదీశారు. ఇదిలావుంటే ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకు.. గల్లీలో భూములను తెగనమ్ముతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగినట్లుగా సెంట్రల్ యూనివర్సిటీలోనూ లాఠీఛార్జ్ జరుగుతుందని మండిపడ్డారు. విద్యార్థులను గదుల్లోకి వెళ్లి లాక్కొచ్చి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ-లో ఒక్క తెలంగాణలే లేరని.. దేశ నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటు-న్నారని.. విద్యార్థులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. భట్టి, శ్రీధర్‌బాబు సెంట్రల్ యూనివర్సిటీ లోనే చదివారని.. సెంట్రల్ యూనివర్సిటీపై భట్టి, శ్రీధర్ బాబుకు ప్రేమ లేదా? అని నిలదీశారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎజెండా లేదని విమర్శించారు. ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకే గల్లీలో భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం, పీసీసీ, మంత్రి పదవులు, ఎమ్మెల్యే కావాలంటే పేమెంట్ ఇవ్వాల్సిందేనని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇందిరమ్మను అవమానించారని.. తెలంగాణ, ఆంధ్రా ఉద్యమంలో ఇందిరా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ- స్థాపించారని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఇందిరాగాంధీ నాటిన మొక్కను తీసిన కలుపు మొక్కలు మీరు అంటూ ధ్వజమెత్తారు. 400 ఎకరాల భూమిని వేలం వేసే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. దామగుండంలో అడవులను మొత్తం నరికారని.. అంబేద్కర్ యూనివర్సిటీ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం కన్నుపడిందని.. నాటి చంద్రబాబు.. నేటి రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదన్నారు.

## ఇంటర్ కాలేజీలకు జూన్ 1వరకు సెలవులు

హైదరాబాద్,ఏప్రిల్2(సాక్ష్యం): తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతులను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

### కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం

రాయపూర్,ఏప్రిల్2(సాక్ష్యం): తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురుదెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# తెలంగాణలో బీసీ బిల్లును ఆమోదించండి

**మొదటిపేజీ తరువాయి..** వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మా రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సీఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్లు- 'అయినను హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నాం. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మోకాళ్లపైన ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాం' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారు.. ఆర్టికల్ 370 రద్దు చేశారు.. వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దతు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొళి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముదిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బీర్ల ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, వీహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.



# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలేవి?

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ స్పీకర్ కు సుప్రీంకోర్టు తలంటు పోసిన సంగతి తెలిసిందే కదా. తాజాగా సుప్రీంకోర్టులో తెలంగాణ స్పీకర్ తరుపున ముకుల్ రోహిత్గి కీలక వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని ఈ సందర్భంగా తెలిపారు. సభాపతి ఒకసారి నిర్ణయం తీసుకున్నాకే జ్యుడిషియల్ సమీక్షకు అవకాశం ఉంటుందన్నారు. అసెంబ్లీ స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం సరికాదన్నారు. స్పీకర్ సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించలేమా అని జస్టిస్ గవాయ్ ముకుల్ రోహిత్గిని ప్రశ్నించారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయన్న న్యాయమూర్తి... స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని న్యాయమూర్తి ప్రశ్నించారు.ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ జనవరి 15న బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇప్పటికే అందులో గూడెం మహిపాల్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు కొందరు సొంత పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇందులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు పడే ఛాన్సెస్ ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తోంది. ఆయన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే.. కాంగ్రెస్ పార్టీ తరుపున గత సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్ సభ సభ్యుడిగా పోటీ చేసిన సంగతి తెలిసిందే కదా. దీంతో ఆయనపై అనర్హత వేటు పడటం గ్యారంటీ అని చెబుతున్నారు. మరోవైపు మిగిలిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో ఎలాంటి పరిణామం చోటు చేసుకుంటుందో చూడాలి.

# ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

### విద్యార్థులను చితకబాదిన పోలీసులు
### ప్రొఫెసర్లపై లాఠీచార్జ్ బాధాకరం
### రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్‌పాలన
### మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్2(సాక్ష్యం): హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. విద్యావంతులైన ప్రొఫెసర్ల లాఠీచార్జ్ చేయడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత నాలుగు రోజుల నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయం శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్ రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పచ్చని అడవిని నాశనం చేయొద్దని శాంతియుతంగా నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు. రేవంత్ సర్కార్ వల్ల ఏ వర్గం ప్రశాంతంగా లేదని విమర్శించారు. మొన్నటి నుంచి మూసీ పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్.. ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ భూముల రక్షణకు అన్ని వర్గాల ప్రజలు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## హార్ట్ బ్రేకింగ్.. హెచ్‌సీయూ భూముల వివాదంపై అనసూయ కామెంట్

హైదరాబాద్, ఏప్రిల్2(సాక్ష్యం): హెచ్‌సీయూ విద్యార్థులకు పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాలు చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్టు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలను వదిలేయండి. తెలంగాణ సిటిజెన్ గా నేను వేడుకుంటున్నాను. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వెస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడవిని పూడ్చేస్తున్న రోజు వచ్చింది. ఎవరు రంగంలోకి ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థుల పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం : వాతావరణశాఖ

హైదరాబాద్, ఏప్రిల్2(సాక్ష్యం): మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరీన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని కొన్ని జిల్లాలలో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్టంగా ఆదిలాబాద్‌లో 41 కనిష్టంగా రామగుండంలో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మంగళవారం తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది.


ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచి కార్యాలయం: డి. నం: 5-62, షాప్-8,9,10, మొదటి అంతస్తు, బైపాస్ రోడ్, బసవేశ్వర స్టాచ్యూ దగ్గర, సంగారెడ్డి, తెలంగాణ-502001

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు
క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు కొనుగోలు చేయడానికి రూ. 20,00,000/- ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు. ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | హరీష్ నాయుడు బండి (రుణగ్రహీత) బండి ప్రతిభ (సహ రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHNDH00001402930/ LHNDH00001403124 | ఫ్లాట్ నం. 403, నాల్గవ అంతస్తు, ఇంటి నం. 5-14/139/403/A/1, ఎన్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, నీలాద్రి బ్లాక్-III, ప్లాట్ నం. 3, సర్వే నం. 139 పార్ట్, అమీన్‌పూర్ విలేజ్ మరియు మండలం, సంగారెడ్డి జిల్లా-502032 | రూ. 30,01,924/- మార్చి 17, 2025 | రూ. 20,00,000/- / రూ. 2,00,000/- | ఏప్రిల్ 15, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఏప్రిల్ 22, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఏప్రిల్ 21, 2025 సా॥ 04:00 గం॥ల లోపు | భౌతిక స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఏప్రిల్ 21, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో మే 05, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : ఏప్రిల్ 03, 2025
ప్రదేశం : సంగారెడ్డి

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — भारत सरकार का उपक्रम — A Government of India Undertaking

స్ట్రెస్స్‌డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, హైదరాబాద్, 3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500001
ఇమెయిల్: ubin0812048@unionbankofindia.bank, మొబైల్: 8511511370, 7045811220

**SARFAESI చట్టం, 2002 కింద ఇ-వేలం అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(6) & రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ వేలం అమ్మకపు నోటీసు.**

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తిని రికవరీ కోసం **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** ప్రాతిపదికన **25-04-2025 శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)** విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇవ్వబడుతోంది. 20.09.2017 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీత **మెస్సర్స్ శ్రీ వినాయక పేపర్ & బోర్డ్స్ లిమిటెడ్ (కంపెనీని లిక్విడేషన్ కింద కొనసాగుతున్న సంస్థగా విక్రయించారు), చిరునామా:** 404A, 4వ అంతస్తు, కాన్‌కోర్స్, 7-1-58, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్- 500016 వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఉన్న అన్ని కన్సార్టియం రుణదాతలు (UBI, BOI, SBI మరియు ఇండియన్ బ్యాంక్)కు చెల్లించాల్సిన బకాయిలు **31.08.2017 నాటికి రూ.26319.56 లక్షలు (రూపాయలు ఇరవై ఆరు వేల మూడు వందల పంతొమ్మిది లక్షలు మరియు యాభై ఆరు వేలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు.

**డైరెక్టర్లు/సహ-బాధ్యతలు/ హామీదారులు/ తనఖాదారులు: శ్రీ ఇసుక విక్రమ్ కుమార్ రెడ్డి** S/o బ్రహ్మం రెడ్డి, Add 1: R/o 11-33-957, V.R. నగర్, కావలి, నెల్లూరు, A.P.- 524201. Add 2: 7-62-1E, శ్రీకృష్ణ నగర్, వాసవి నగర్, తిరుపతి చిత్తూరు జిల్లా -517501. Add 3: 7-62-1, M. R%పల్లి వాసవి నగర్, తిరుపతి, చిత్తూరు జిల్లా 517501. **శ్రీ సృజన్ గారపాటి**, S/o రామచంద్ర ప్రసాద్ గారపాటి, Add: ఫ్లాట్ నెం 102, కళ్యాణి క్లాసిక్, శ్రీనివాస కాలనీ, తూర్పు సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్, TS-500038. **శ్రీ కిరణ్ రెడ్డి అలుగుబెల్లి, D/o రాఘవ రెడ్డి** Add: అలుగుబెల్లి, 5-9-85&85B, ఫ్లాట్ నెం 202, చాపెల్ రోడ్, మనోర్ హౌస్, సుజాత స్కూల్ లేన్ దగ్గర, అబిడ్స్, హైదరాబాద్, TS-500001. **శ్రీమతి కిరణ్మయి** W/o జగన్ మోహన్ రెడ్డి, Add: 3-4-510, మోర్ మార్కెట్ పైన, భర్కత్‌పుర, హైదరాబాద్, TS-500027. **శ్రీ గోసాల వెంకట్ కృష్ణ రెడ్డి,** S/o బయర్గి రెడ్డి, H.No Add: 16-1657, రామ్ మూర్తి నగర్, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ -524001. **శ్రీమతి రాజశ్రీ మిశ్రా,** W/o ప్రకాష్ మిశ్రా, Add: ఫ్లాట్ నెం 105, A-II బ్లాక్, మంజు RK టవర్స్, బేగంపేట్, హైదరాబాద్, T.S. పిన్ 500016. **M. విజయ్ కుమార్ రెడ్డి,** S/o M. శ్రీనివాసుల రెడ్డి, Add: 27/1/9222/3, పుట్టా వీధి దగ్గర, బాలాజీ నగర్, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ 524002. **శ్రీ చింతం బ్రహ్మ రెడ్డి,** శ్రీ కృష్ణా రెడ్డి, Add: హెచ్.నెం 26/3/410, రాజు కాంప్లెక్స్, బి.వి.నగర్, వార్డ్ నెం 20, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ 524004. **శ్రీ చుక్కా సత్యనారాయణ** S/o సోములు, Add: H.No 11-121/2, శర్మిక్ నగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ పిన్-530026. **శ్రీ రమణయ్య క్రిస్టిపాటి,** S/o సుబ్బరాయుడు క్రిస్టిపతి, Add: 41-29/2-12A, చలసాని నగర్, రాణిగారి తోట, కృష్ణలంక, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 520013. **శ్రీ దేబబ్రత కాంత,** S/o పూర్ణ చంద్ర కాంత, Add: B-2293/B2/PH/97, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, TS-500033.

వేలం వేయవలసిన ఆస్తుల వివరణ, రిజర్వ్ ధర, EMD, వేలం తేదీ మరియు సమయం వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

**E-వేలం తేదీ మరియు సమయం: 25-04-2025, శుక్రవారం మధ్యాహ్నం 12.00 నుండి సాయంత్రం 5.00 వరకు**
**రిజర్వ్ ధర: రూ.9,57,00,000.00 (తొమ్మిది కోట్ల యాభై ఏడు లక్షల రూపాయలు మాత్రమే)**
**చెల్లించవలసిన EMD: పైన పేర్కొన్న రిజర్వ్ ధరలో 10%**

**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కోర్టులు/ట్రిబ్యునల్స్ మొదలైన వాటిలో ఆస్తిపై స్టే / స్టేటస్ కో / వ్యాజ్యం పెండింగ్‌లో ఉన్న వివరాలు: SA 345/2019 హైదరాబాద్‌లో DRT-II పెండింగ్‌లో ఉంది. ఆస్తి అమ్మకం ఆ SA ఫలితాన్ని బట్టి ఉంటుంది.**
**స్థిరముగా, ఆస్తి/ఇళ్ళ యొక్క మొదటి బిడ్ రిజర్వ్ ధర +ఒక ఇంక్రిమెంట్‌గా ఉంటుంది. ఈ మొత్తం బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి కనీస బిడ్ మొత్తం అవుతుంది.**
**బిడ్ ఇంక్రిమెంట్ విలువ: రూ. 9,57,000/-**
వేలం గడువు ప్రకారం వేలం ముగిసే సమయానికి ముందు EMD ని డిపాజిట్ చేసి, EMD మొత్తాన్ని ఆస్తి ID తో లింక్ చేయాలి/మ్యాప్ చేయాలి. ఏదైనా సాంకేతిక లోపాన్ని నివారించడానికి ముందుగానే ఆస్తి ID తో EMD మొత్తాన్ని డిపాజిట్ చేసి లింక్ చేయడం/మ్యాప్ చేయడం మంచిది.
**సందేహాల కోసం సంప్రదించండి నంబర్: 8291220220 & ఇమెయిల్** ID support.BAANKNET@psballiance.com. **రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కోసం https:/baanknet.com హోమ్ పేజీలో అందించిన కొనుగోలుదారు మాన్యువల్ లింక్‌ను సందర్శించండి.**
**వేలం సంబంధిత ప్రశ్నల కోసం ubin0812048@unionbankofindia.bank కు ఈ-మెయిల్ చేయండి లేదా సీనియర్ మేనేజర్ 8511511370, అధీకృత అధికారి 7045811220 ను సంప్రదించండి.**
**EMD మొత్తాన్ని సమర్పించడానికి చివరి తేదీ ఇ-వేలం ప్రారంభం లేదా అంతకు ముందు.**
**బిడ్డర్లు తమ బిడ్లను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత విజయవంతమైన బిడ్డర్‌కు PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ-మెయిల్ ద్వారా తెలియజేస్తారు.**
ఆన్‌లైన్ E-వేలం పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో వెబ్ పోర్టల్/వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడుతుంది, దీని కోసం 10 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. ఉద్దేశించిన బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నంబర్ మరియు చెల్లుబాటు అయ్యే ఇమెయిల్-ఐడిని ఉపయోగించి https://baanknet.com (వెబ్‌సైట్ హోమ్ పేజీలో అందించబడిన కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ లింక్) ద్వారా నమోదు చేసుకోవాలి. ఉద్దేశించిన బిడ్డర్లు / కొనుగోలుదారులు KYC పత్రాలు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయాలి. ఉద్దేశించిన బిడ్డర్లు / కొనుగోలుదారులు వెబ్‌సైట్ హోమ్ పేజీలో అందించబడిన కొనుగోలుదారు మాన్యువల్ ద్వారా మార్గనిర్దేశం చేయబడతారు.

**ప్రదేశం: హైదరాబాద్**
**తేది: 02.04.2025**

**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు

## పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు

## మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది

## వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02 (సాక్ష్యం న్యూస్) మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని




తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో




మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం

**అన్నమో రామచంద్ర అనే కాలం పోయింది**

**దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం**

**పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం**

**పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి**

**త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం**

**ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే**

**ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**

**మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02(సాక్ష్యం న్యూస్): ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వంనికే దక్కుతుందని అన్నారు. బుధవారం మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట , మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా





గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు.

గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు.

గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ రూపాయలను బ్యాంకులలో జమ చేశామని వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి హెచ్చరించారు.

తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలను మరిచిపోవద్దు

## వారి ఆశయాలను కొనసాగించాలి: మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02 (సాక్ష్యం న్యూస్): దేశం కోసం పేద పీడిత వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయుల సేవలను మర్చిపోవద్దని, వారి ఆశయ సాధనను కొనసాగించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ



ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద పీడిత అన్ని వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న అని కొనియాడారు. మహనీయుల చరిత్రను భావితరాల వారికి అందించేందుకు ప్రతి ఒక్కరూ



కృషి చేయాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రాజకీయ, ఉద్యోగలలో రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. మొగులు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో సర్దార్ పాపన్న ముందుండి పోరాటం చేశారని, పోరాటాలు చేసిన మహనీయులను నేటి యువతరం మర్చిపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పాపన్న ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్, ముజ్యల భిక్షపతి, గౌడ కుల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు ఘన సన్మానం

కోదాడ ఏప్రిల్ 2 (సాక్ష్యం) ఇటీవల కోదాడ లో జరిగిన విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా, సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా జరిగిన టెన్నీ కాయిట్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన నడిగూడెం మండల సిరిపురం గ్రామ నివాసి సిరంగి నరసింహారావు మరియు పాటల పోటీలలో



తృతీయ బహుమతి పొందిన నాగుబండి శ్రీనివాసరావులను స్ఫూర్తి కిట్టీ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పబ్బ గీత, స్ఫూర్తి కిట్టి సభ్యులు, వాసవి వనిత క్లబ్ కోదాడ వారు బోకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించటం జరిగింది. పబ్బా గీత మాట్లాడుతూ విజేతలు కోదాడ ఆర్యవైశ్యులకి గర్వకారణం అని శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కిట్టీ సభ్యులు, వాసవి వనిత క్లబ్ సభ్యులు పలువురు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అటవీ శాఖ కలప డిపోలో అగ్ని ప్రమాదం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02(సాక్ష్యం న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం శాఖ కలప డిపోలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెల్లరేగుతూ



అంటుకున్న మంటలు భారీగా వ్యాపించడంతో కలప డిపోలో టేకు. జిట్రేగి. పెద్దేగి వంటి విలువైన కలప కాలిపోయింది. సమాచారం అందుకున్న అటు విశాఖ ఫైర్ సిబ్బంది. బ్లోయర్లు. నీటి పైపులతో మంటలను అదుపు చేశారు. అధికారులు వెంటనే అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. డిపోలో ఉన్న విలువైన కలప. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు మంటల్లో కాలిపోయే ప్రమాదం ఉండేది.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సన్న బియ్యం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 02,( సాక్ష్యం న్యూస్ ) సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం అందించాలనే లక్ష్యంతో ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని పి నపాక



నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. బుధవారం పినపాక మండలం జగ్గారం గ్రామపంచాయతీ వెంకటేశ్వరపురం గ్రామంలో 13 నెంబర్ రేషన్ దుకాణంలోతెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని , దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మార్ నరేష్ , ఎంపీడీవో సునీల్ కుమార్ , పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# 5నుంచి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు

కడప,ఏప్రిల్2: ఒంటిమిట్ట ఏకశిలానగరంలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఏప్రిల్ 5 నుండి 14వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు. ఒంటిమిట్ట ఏకశిలానగరంలో జగదభి రామయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం అవుతోంది. రామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు జరగబోతున్నాయని టీటీడీ అధికారులు ప్రకటించారు.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు భారీగా నిర్వహిస్తున్నామన్నారు. కోదండ రామయ్య బ్రహ్మోత్సవాల ముందు, కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని..అన్నారు.

## గిరిజనులతో ఆత్మీయ సమ్మేళనం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా తాడ్వాయి మండలం కేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో ములుగు జిల్లాలోని అన్ని గుత్తి కోయ గిరిజనులతో జిల్లా పోలీసుల సారథ్యం లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,లతో కలసి ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గిరిజనులు ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలని, చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా




అంటు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. చిన్న పిల్లలను బడికి పంపించాలని, సూచించారు. గిరిజనులు సైబర్ నేరాల బారిన పడి మోసపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గిరిజనులు గంజాయి వంటి మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ సూచించారు. ప్రభుత్వం కల్పించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అడవిలోని చెట్ల ను నరకకుండా రక్షించాలని సూచించారు. గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ .మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర లతో కలిసి గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో అందించాలి

### ఏటూరు నాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02(సాక్ష్యం న్యూస్)
రాజీవ్ యువ వికాస్ 2025పథకానికి దరఖాస్తు చేసుకునే ప్రజలు సర్వర్ బిజీగా ఉంది పనిచేయడం లేదని ఆందోళన చెందవద్దని ఎంపీడీవో రాజ్యలక్ష్మి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తులను మాన్యువల్ గా ఎంపీడీవో కార్యాలయం పని వేళల్లో ప్రజా పాలన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లో రాజు యువ వికాస్ దరఖాస్తులు తమ ధ్రువీకరణ పత్రాలతో మూడు సెట్ల జిరాక్స్ పత్రులు అందజేయాలని



అన్నారు. దరఖాస్తు గడువును సైతం ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడిగించడం జరిగిందని ప్రజలు కుల ధ్రువీకరణ. ఆదాయ ధ్రువీకరణ .నివాస ధ్రువీకరణ. పత్రాలతో పాటు తమ బ్యాంకు ఖాతా వివరాలు ఆధార్ కార్డు తో ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం దరఖాస్తు ఫారంలో నింపి దరఖాస్తు ఫారంకు జిరాక్స్ ధ్రువీకరణ పత్రాలు జతచేసి అందించాలన్నారు. రాజు యువ వికాస్ దరఖాస్తు ఫారం లు ప్రజా పాలన కౌంటర్ వద్ద అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కుమార్. గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## భూముల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండించిన నిమ్మల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 02,(సాక్ష్యం న్యూస్)
సెంట్రల్ వర్సిటీ భూముల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ఖండించారు. బుధవారం దీనికి నిరసనగా పినపాక మండల పరిధిలో ఏడుల్ల



బయ్యారం క్రాస్ రోడ్ లో నిరసన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లీ నుంచి మొదలుకొని ఢిల్లీ దాకా ప్రతి ఒక్కరు సెంట్రల్ వర్సిటీ భూముల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు విద్యార్థులపై పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ మండిపడ్డారు. పచ్చటి భూముల పరిరక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న యుద్ధానికి మద్దతు పలుకుతున్నామన్నారు.విద్యార్థుల ముసుగులో ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నరని, వాళ్లు స్టూడెంట్స్‌కాదు పేమెంట్ బ్యాచ్' అని మంత్రులు వ్యాఖ్యానించటం సరైన పద్ధతి కాదన్నారు . ఇందిరాగాంధీ హయాంలో 2,253 ఎకరాల కేటాయింపు అనేది నామమాత్రమేనని తేలిపోతున్నదని, దీంతో ఉమ్మడి పాలకులు అవసరం వచ్చినప్పుడల్లా హెచ్‌సీయూ భూములకు ఎసరు పెట్టారన్నారు. వివిధ సంస్థలకు ఆ భూములను కేటాయిస్తూ వర్సిటీ విస్తీర్ణాన్ని కుదిస్తూ వచ్చారన్నారు. చంద్రబాబు హయాంలో ఐఎంజీ భారత్ కంపెనీకి 400 ఎకరాలు కేటాయించడం భూ పంపకానికి పరాకాష్ట అని ఇప్పుడు ఇందిరమ్మ పాలన, ఇందిరమ్మ వారసులం అని చెప్పుకొనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏకంగా ఆ 400 ఎకరాలను అమ్మకానికి పెడుతూ వర్సిటీకి ద్రోహం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్ , మడివి రమేష్, కబ్బాకు రమేష్, తదితరులు , పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనులు నిర్వహించాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 02,( సాక్ష్యం న్యూస్ )
శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.





బుధవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి సంబంధిత శాఖల అధికారుల తరఫున జరుగుతున్న ఏర్పాట్లపై శాఖల వారీగా వారు సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.మంచినీరు, చలువ పందిళ్లు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75 శాతం ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం, పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో, సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు,05 అంబులెన్సులు,30 మంది ఫీల్డ్ స్టాఫ్, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు మరియు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామన్నారు.
అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కళ్యాణం వీక్షించే విధంగా చూడాలని, కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ప్రాధాన్యత ఇవ్వకూడదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఎట్టకేలకు స్పందించిన మైనింగ్ రెవెన్యూ అధికారులు

### – ఇటాచి సీజ్ ... కేసు నమోదు
### – ప్రభుత్వ గైరాన్ భూమినీ కబ్జా చేసేందుకు కుట్రలు

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఏప్రిల్ 2:





అక్రమంగా గుట్టను త్రవ్వి మట్టిని స్వాహా చేస్తున్న అక్రమార్కుల పై ఎట్టకేలకు రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు కొరడా జులిపించారు.
మహబూబ్ నగర్ ఏనుగొండ లోని జేజే ఆర్ ఫంక్షన్ హాల్ వెనకాల గుట్ట ను స్వాహా చేస్తున్న అక్రమార్కులపై మీడియా ప్రతినిది ఇచ్చిన సమచారం మేరకు రెవెన్యూ మైనింగ్ అధికారులు ఇటాచి సీజ్ చేసి చర్యలు తీసుకున్నారు. పంచనామా చేసి పోలీసులకు అప్ప చెప్తామన్నారు. నిజానికి మౌలాలి గుట్ట వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 380/9 గల రెండెకరాల భూమి తీసుకున్న అధికారులు, కోల్పోయిన వారికి పక్కనే ఉన్న 380/1 ప్రభుత్వ స్థలంలో రెండు ఎకరాలు కేటాయించి ఎన్వోసీ ఇచ్చారు. రెండు ఎకరాలలో భూమి కాకుండా అదనంగా ప్రభుత్వ స్థలం లో ఉన్న గుట్ట కూడా కలిసొస్తుందని బావించిన రఘునందన్ గౌడ్ ఆయన అనుచరులు గుట్టను చదును చేసే పని పట్టారు. మైనింగ్





అధికారులు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తమ భూమి తో పాటు గైరాన్ భూమిని కూడా కబ్జా చేసే ప్రయత్నం చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ప్రభుత్వ భూమి ప్రవేట్ భూమి ఎంత అనే హద్దులు నిర్ణయించి రెవెన్యూ అధికారులు పక్కాగా సర్వే చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలోను కూడా మట్టిని తరలించడంతో ఎంత మేరకు మట్టి తరలింపు జరిగిందనే కొనల్లో కూడా అధికారులు అంచనా వేస్తున్నారు. అనంతరం అనుమతులు లేకుండా ఇటాచి తెచ్చి పనులు చేస్తున్న వారి పై కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి..


భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 02, (సాక్ష్యం న్యూస్)
హస్తినా పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన తొలి తెలంగాణ తేజం గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించి తమ సమాజ స్థాపనకు ప్రాణాలను ఫణంగా



పెట్టిన వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు.
బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కార్యాలయం సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, క్షత్రియుడే కత్తి పట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడని. సబ్బండ వర్ణాల బలగంతో రాజ్యాధికారం సంపాదించాడన్నారు. రాజ్యాధికారం గురించి ఆలోచించడమే పాపమైన కాలంలో సింహాసనాన్ని అధిష్ఠించిన బహుజన చక్రవర్తి నవాబుల సుబేదారిగా మారిన అగ్రవర్ణ దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని అన్నారు. 17వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై పోరు విత్తనాలు నాటిన విప్లవకారుడు, బలహీన వర్గ కుటుంబంలో పుట్టి రాచరిక పునాదులను కదిలించిన ధీరధాతుడు సర్వాయి పాపన్న గౌడ్ అని, తెలంగాణ పౌరుషాన్ని పోత పోసుకున్న సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా కిలాసపూర్ లో జన్మించాడని తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వస్వమై పాపన్న పెంచి, రాచరిక వ్యవస్థ నీడలో జమీందారులు, జాగిర్దారులు, భూస్వామ్య దొరలు సాగిస్తున్న అరాచకాలను ప్రత్యక్షంగా చూసి, అతని కులవృత్తిని వదిలిపెట్టి, ప్రజల కోసం మొత్తం బహుజన కులాలను ఏకం చేసి గేరిల్లా సైన్యాన్ని తయారుచేసి, అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడిలపై దాడి చేసి ఆ సంపదను బహుజన పేదలకు పంచి ఇచ్చాడని, అలాగే గదిలో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి, చిన్నచిన్న సంస్థానాలను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరించాడని, స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేశాడని, కులవృత్తులను ప్రోత్సహించి వేలాది ఎకరాల్లో తాటి, ఈత, జిలుగు చెట్లను నాటించాడని, దక్కన్ సామ్రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి, గోల్కొండ కోటపై బహుజన స్వాతంత్ర బహుట ఎగరవేసిన సర్దార్ పాపన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా , కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ,తదితరులు,పాల్గొన్నారు.

## జై భీం జై సంవిధాన్ నినాదాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలి: పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 02 , (సాక్ష్యం న్యూస్ )
రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు .బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్లో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశ%శీ% నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తూ బిజెపి, రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తుందని అన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు సమాన న్యాయం కల్పించాలని పాలకులు రాజ్యాంగం ఇచ్చి స్వేచ్ఛను కాలరాస్తున్న



నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర అక్షపనియంగా ఉంది అని రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ అన్నింటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం కల్పిస్తున్నారని ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉన్నదని తెలిపారు. అందుకని మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందామని రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామని అందుకే జై బాపు జై భీమ్ జై సంవిందాన్ నినాదం ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కోఆర్డినేటర్ ఏలూరు కోటేశ్వరరావు , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పిరీనాకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు ,మణుగూరు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య ,కూచిపూడి బాబు, సామ శ్రీనివాస్ రెడ్డి , మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ , కుర్రం రవి , గాండ్ల సురేష్ , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## తొర్రుర్ లో వైద్యం వికటించి నాలుగు నెలల శిశువు మృతి

### చిన్నారిని పొట్టన పెట్టుకున్న రోహిత్ పిల్లల దావఖాన

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 02 తొర్రూర్ ప్రతినిధి:
మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పట్టణ కేంద్రములో వైద్యసేవల లోపంతో రోహిత్ పిల్లల హాస్పిటల్లో మరో చిన్నారి ప్రాణం బలైపోయింది తొర్రూరు పట్టణంలో వరుసగా ప్రైవేట్ దావఖానల్లో వైద్యుల నిర్లక్ష్యం వల్ల బలైపోతున్న ప్రాణాలు చూస్తున్న జనం రోగంతో హాస్పిటల్ పోవాలంటే మళ్లీ ఇంటికి క్షేమంగా తిరిగి వస్తామా అనే ధోరణిలో ముచ్చటించు కుంటున్నారు. హాస్పిటల్ వైద్య తప్పిదం శిశువు మృతితో ఆ కుటుంబంలోని విషాదం చూసి డాక్టర్లు డబ్బులకే ప్రాధాన్యత ఇస్తున్నారు కానీ పేదవాడి ప్రాణాలకు కాదు అని హాస్పిటల్లో జరిగిన సంఘటనే దీనికి ఉదాహరణ అని చర్చించుకుంటున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రోహిత్ పిల్లల హాస్పిటల్ వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# రాజధాని బైపాస్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

## త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు

అమరావతి,ఏప్రిల్2(సాక్ష్యం): రాజధాని అమరావతి ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డైరెక్షన్స్ ఇచ్చారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక జాతీయ రహదారి అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది. కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నై–కోల్‌కతా హైవే బైపాస్) ఉంది. అందులోని కాజా – గొల్లపూడి ప్యాకేజీ 17.88 కిలోమీటర్లు. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణ పనులు పూర్తియయ్యిపోయాయి. దీంతో బైపాస్ క్రాస్ అయ్యేప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకుపోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు.. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పనులు చేసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిపరిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అండర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ జరుగుతుంది. తాజాగా సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో సమావేశం అయ్యి ఇదే అంశంపై చేర్చించారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ మొదట బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ మాట్లాడుకుని, నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ ప్రస్తుతం బైపాస్ ఆపేసి, నాలుగు చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తిచేయాలంటే మరో 15 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. అయితే, తొలుత బైపాస్ పూర్తిచేయడానికే పచ్చ జెండా ఊపారు.. దీంతో ఈ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. వర్షాలు మొదలయ్యే లోపు జూన్ ఆఖరుకు బైపాస్ పెండింగ్ పనులు అని పూర్తయ్యి అందుబాటు–లోకి రానుంది.



# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

**సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్దాలు**
**తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు**
**స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి**
**స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్**

అమరావతి,ఏప్రిల్2(సాక్ష్యం): చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పీ–4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్‌సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు... వారికి సంఖ్యాబలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు..వైయస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీ–సీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై.. ఎంపీటీ–సీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీ–సీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీ–డీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటు–ంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.క్ష దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు.



# ఎంబీసీ కులాల అభివృద్ధికి బాబు కృషి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి,ఏప్రిల్ 2(సాక్ష్యం): రాష్ట్రంలో ఎంబీసీ కులాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంబీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు– తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎంబీసీ కుల సంఘాల నాయకులతో మంత్రి సవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ కులాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి విజయంలో ఎంబీసీ కులాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. సంచార జాతులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సమావేశంలో తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్నీ సీఎం చంద్రబాబుకు వివరిస్తానన్నారు. ఎంబీసీ సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో సంచార జాతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. సంచార జాతులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కళాకారులకు పెన్షన్ల మంజూరు విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు– తెలిపారు. సంచార జాతుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. ఆదరణ పథకంలో భాగంగా సంచార జాతులకు అవసరమైన పరికరాలు సమకూర్చుతామన్నారు. రాష్ట్రంలో బెగ్గింగ్ అనే మాటే వినబడకూడదని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. అందుకోసమే ఎంబీసీకి చెందిన సంచార జాతులతో స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా యూనిట్లు– ఏర్పాటు– చేయనున్నట్లు– తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టు–కున్నారన్నారు. 2014–19 మధ్య బ్యాంకులతో సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడీతో సంచార జాతులకు సీఎం చంద్రబాబునాయుడు రూ.30 వేల మేర ఆర్థిక చేయూత అందించారన్నారు. అదే మాదిరిగా ఎంబీసీలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందజేయనుందన్నారు. గతంలో కంటే అదనంగా ఆర్థిక సాయమందించేలా చర్యలు తీసుకుంటు–న్నామన్నారు. నిరక్షరాస్యత కారణంగానే సంచార జాతులు అభివృద్ధిని నోచుకోలేకపోతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. సంచార జాతుల వారు తమ పిల్లలను విద్యకు దూరం చేయొద్దని సూచించారు. విద్యతోనే ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లలను బడులకు పంపాలని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూళ్లో సంచార జాతుల పిల్లలకు నేరుగా అడ్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే విషయమై మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు– తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగా విద్యా సంస్థల్లో రాయితీపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. అర్హులైన సంచార జాతుల విద్యార్థులకు విదేశీ విద్యా పథకం కింద అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ నాయకులు మాట్లాడుతూ, గత టీ–డీపీ ప్రభుత్వ హయాంలోనే తమకు న్యాయం జరిగిందని, మరోసారి సీఎం చంద్బరాబునాయుడు అధికారంలోకి రావడంతో, తమ బతుకులకు భరోసా లభించిందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను ఎంబీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి చిత్ర లేఖనంపై బాబు సంతకం

అమరావతి,ఏప్రిల్ 2(సాక్ష్యం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజముండ్రిలో ఏప్రిల్ 4 న జరగనున్న అమరావతి చిత్రకళ వీధి కార్యక్రమానికి తన మద్దతును ప్రకటిస్తూ, 'అమరావతి' అంశంపై రూపొందిన చిత్రలేఖనానికి తన కుంచెతో రంగులు వేశారు . ఆయన పాల్గొనడం రాష్ట్రంలో కళను ప్రోత్సహించేందుకు, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించేందుకు ప్రభుత్వానికి కలిగి ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, ఎన్‌డిఏ ప్రభుత్వం హయాంలో కళాకారులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షించబడతాయి, ప్రోత్సహించబడతాయి, అలాగే గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లబడతాయి అని స్పష్టం చేశారు. అమరావతి చిత్రకళ వీధి వంటి వేదికల ద్వారా కళాకారుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నాయకత్వం లో కృషి చేస్తున్న సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ తేజస్విని అభినందించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలు, బడుగు పిల్లలకు వారి కళను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించడంతో పాటు–, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులకు ఆంధ్రప్రదేశ్‌కి ఆహ్వానం పలికారు. చిత్రాన్ని వేస్తున్న సమయంలో, చిన్నతనంలో చివరిసారి చిత్రలేఖనం చేసిన అనుభూతిని గుర్తుచేసుకుంటూ, మళ్ళీ ఆ అనుభూతిని పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. తేజస్వి మాట్లాడుతూ, కళాకారులకు ఇది బంగారు యుగం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కళలు, సాంస్కృతిక వారసత్వానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు.

# కొడాలి నానికి బైపాస్ సర్జరీ

## ఆరోగ్యం నిలకడగానే ఉందన్న వైద్యులు

ముంబై,ఏప్రిల్2(సాక్ష్యం): గత కొద్దిరోజుల నుంచి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానికి గుడె ఆపరేషన్ జరిగింది. ఆయన గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి ముంబైకి వెళ్లారు. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. అక్కడి వైద్యులు తాజాగా కొడాలి నానికి బైపాస్ సర్జరీ చేశారు. సర్జరీ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరికొన్ని రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య వచ్చినట్లు– గుర్తించారు. ఆయన గుండెల్లో మూడు వాల్వ్ పూడుకు పోయినట్లు– తెలుస్తోంది. గత ఐదు రోజుల నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. తాజాగా, కొడాలి నానిని హైదరాబాద్ నుంచి ముంబై తీసుకెళ్లారు. ప్రత్యేక విమానంలో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో ముంబై తీసుకెళ్లారు.అక్కడి ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో సర్జరీ జరిగింది. అయితే, ఆయనకు గుండె సంబంధిత సమస్యలతో పాటు– మరికొన్ని వ్యాధులు కూడా ఉన్నట్లు సమాచారం.

# కాకాణి కోసం పోలీసుల వేట

## హైదరాబాద్‌కు ఎపి పోలీసుల రాక
## బంధువులకు నోటీసులు ఇచ్చి తిరుగు పయనం

అమరావతి,ఏప్రిల్2(సాక్ష్యం): మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధ రెడ్డి కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లారు. కాకాణిపై అక్రమ మైనింగ్ కేసుతో పాటు– ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు అయ్యింది. ఇప్పటికే విచారణకు రావాలంటూ కాకాణికి రెండు సార్లు నోటీ–సులు ఇచ్చారు. అయినప్పటికీ విచారణకు మాజీ మంత్రి డుమ్మా కొట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రమమైనింగ్‌కు సంబంధించి రెండు సార్లు కాకాణికి పోలీసులు నోటీ–సులు ఇచ్చారు. నిన్న (మంగళవారం) మాజీ మంత్రి విచారణకు రావాల్సి ఉంది. అయితే నిన్నటి విచారణకు కాకాణి గైర్హాజరయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకున్న ఏపీ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. హైదరాబాద్‌లో కాకాణికి మూడు నివాసాలు ఉన్నాయి. ఎస్‌ఆర్‌నగర్‌లోని నివాసానికి నెల్లూరు జిల్లా కావలి సీఐతో పాటు మనుబోలు ఎస్‌ఐ, సిబ్బంది వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు నెల్లూరు పోలీసులు కాకాణిని కలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలుస్తోంది.పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు రాగా.. తప్పించుకుని తిరుగుతున్నట్లు– తెలుస్తోంది. వివిధ రకాలుగా పోలీసులు ఆయన తప్పుదోపట్టిస్తున్నట్లు సమాచారం. దీంతో ఆయన బంధువులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఏ సమయానికి విచారణకు రావాలి అన్న అంశాలను అందులో స్పష్టంగా చెప్పారు. అక్రమమైనింగ్ కేసు.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ–కేసులో ముందస్తు బెయిల్ కోసం కాకాణి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.పోలీసులకు సహకరిస్తానని చెబుతూనూ పలుమార్లు విచారణకు కాకాణి డుమ్మా కొట్టారు. ఆయన మొబైల్ సిగ్నల్ ఆధారంగా కాకాణి ఎక్కడున్నారో తెలుసుకుని అక్కడికెళ్లి నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు పోలీసులు. .

# ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

## ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు
## అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా
## మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటు వ్యాఖ్యలు

అమరావతి,ఏప్రిల్2(సాక్ష్యం): ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు.. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు.. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా..? వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు.. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు.. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు.. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు.. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం.. ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు.. అంతా పారదర్శకంగా జరిగింది.. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది.. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా.. వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు పెడుతున్నారని రోజా మండిపడ్డారు.

# ఆంధ్రలో లొలి బర్డ్‌ఫ్లూ మరణం

పల్నాడు,ఏప్రిల్2(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటు–ంబం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు– వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.

## కామ్రేడ్ రేణుక భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
ఛత్తీస్ ఘడ్ లోని దంతే వాడ ఎన్కౌంటర్ లో అసువులు బాసిన జనగామ



జిల్లా దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ నాయకురాలు కామ్రేడ్ గుమ్మడవెల్లి రేణుక అలియాస్ మిడ్కో,అలియాస్ భాను,అలియాస్ దమయంతి,చైతే భౌతికకాయాన్ని సందర్శించి బుధవారం రోజున పూలమాలవేసి నివాళులర్పించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.అంతే కాకుండా వారి భౌతిక దేహాన్ని బంధుమిత్రుల కమిటీ నాయకులు,విరసం నాయకులు,మాజీ మావోయిస్టు నేత గాద ఇన్నయ్య,పౌర హక్కుల,మానవ హక్కుల సంఘం నేతలు,గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు.

## రేణుకక్కకు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలో జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు మహిళా అగ్రనేత గుమ్మడవెల్లి రేణుక మృతి చెందగా బుధవారం జనగామ జిల్లాలోని తన







స్వగ్రామమైన కడవెండిలో నిర్వహించిన అంత్యక్రియాల్లో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా గారు మాట్లాడుతూ.మొదటి అమరులు కూడా ఇక్కడి నుండే వచ్చారు.ఆనాడు తెలంగాణ సాయుధా పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, బానిస విముక్తి కోసం జనగామ ప్రాంతం ముందు ఉంటే ఈ జనగామ ప్రాంతంలోని తన కన్న బిడ్డలను ప్రజాసేవ కోసం ఇచ్చిన గ్రామం కడవెండి. ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలంగాణసాయుధపోరాటంలో ఏ విధంగా ముందుడి పోరాడింద్రో అనంతరం జరిగిన నక్సల్స్ ఉద్యమంలో కూడా దున్నే వాడికి భూమి కావాలి అనే నినాదంతో ప్రజలు క్షేమంగా ఉండాలని ఎందరో తమ ప్రాణాలను తృణప్రాయంగాఅర్పించారు. అత్యున్నతమైన ఎల్ ఎల్ బీ పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించారు.అందరి కంటే భిన్నంగా బ్రాహ్మణమైన స్థాయిలో ఉన్న కూడా పేద ప్రజల బ్రతుకులు బాగు చేయాలని ఈ మావోయిస్టు ఉద్యమంలో చేరారు.35ఏళ్లుగా ఉండడం అంటే మాములు విషయం కాదు.ఇవాళ తెలంగాణ వచ్చిన తరువాత ఒక్క ఎన్ కౌంటర్ కూడా ఈ ప్రాంతంలో జరగలేదు. మా అధినేత కెసిఆర్ గారు చేయనివ్వలేదు. ఖచ్చితంగా ఈ ఎన్ కౌంటర్ లను తీవ్రంగా ఖండిస్తున్నాం.

## జిపి మరియు ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 పెంచాలి

సిఐటియు ఆశా మరియు జీపి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నారాయణఖేడ్ సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సీఐటీయూ ప్రధాన కార్యదర్శి జి సాయిల్ హాజరు కావడం జరిగింది జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ



ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులు ఆశ వర్కర్లు సమ్మె చేస్తుంటే సమ్మె వద్దకు వచ్చి మాకు అవకాశం ఇవ్వండి మీకు మేము 18 వేల జీతం పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది దీంతో కార్మికులు ఆశ వర్కర్లు నమ్మి ఓట్లు వేసిన తర్వాత అధికారంలోకి రాగానే వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉంటేత్తు పోకడలు ప్రభుత్వం పోతుందని తమ సమస్యలపై ఉద్యమాలు చేస్తుంటే గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా నిరంకుశ వైఖరితో ముందస్తుగా అరెస్టు చేయడం జరుగుతుంది ఇదేనా పరిపాలన అంటే ఈ ప్రభుత్వం కూడా ఈ పరిపాలన మార్చుకోవాలని కార్మికులకు ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనియెడల రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ నాయకులు సతీష్ ఎల్లయ్య బాలప్ప జనాభాయ్ కృష్ణవేణి పుణ్యమ్మ విజయలక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02(సాక్ష్యం న్యూస్):
పీసా నిబంధనలు ఉల్లంఘించిన గిరిజన ఇసుక సొసైటీ వీరభద్రవరం గ్రామసభను రద్దు చేయాలిని పీసా నిబంధన 242(డి) ఉల్లంఘించిన మండల ఎంపీడీఒ ఎంపీఒ ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలిని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు. గిరిజన ఇసుక సొసైటీలో గిరిజనేతరుల అధికార పార్టీ నాయకుల పెత్తనం ఏంటి? ని ప్రశ్నించారు. పీసా చట్టంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం? చెందడం జరిగిందని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిసా హాబిటేషన్ పరిధిలో ఓటర్లందరితో గ్రామసభ నిర్వహించాలి. అన్నారు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బుధవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1996 స్వయం పాలన గ్రామసభ చట్టం స్వర్గీయ డాక్టర్ బి.డి శర్మ ఐఏఎస్ గారి ఆలోచనతో రూపొందించబడింది. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల ఉపాధి అభివృద్ధి అవకాశాల కోసం ఏర్పాటు చేసిన గిరిజన ఇసుక సొసైటీల చాటున దాగి రాజకీయ దళారులుగా బినామీలుగా మారిపోయి ఆదివాసి చట్టాలను ఇసుకలో పాతేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో వెంకటాపురం ఎంపీడీఒ, ఎంపీఒ, ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ఏజెన్సీ





అధికార పార్టీ నాయకులు జిల్లా మంత్రి అండదండలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి అనుచరులమంటూ ఏజెన్సీలో హల్చల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి ఆదివాసి సంక్షేమ చట్టాలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని అన్నారు. వెంకటాపురం గిరిజన ఇసుక సొసైటీల కొరకు ఏర్పాటుచేసిన పీసా గ్రామసభలు 242(డి) నిబంధనలు పాటించ లేదన్నారు. పిసా నిబంధనలు ఉల్లంఘించిన గిరిజన ఇసుక సొసైటీల గ్రామసభలను రద్దు పరిచి మళ్లీ ఏర్పాటు చేయాలని కోరారు. పిసా చట్టం నిబంధనలను ఉల్లంఘించిన ప్రాంతంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే అధికార పార్టీ నాయకుల హస్తం ఆశీస్సులు ఉండాలని ఆరోపించారు.ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ గులాంగిరి చేస్తున్నారని తక్షణమే వీరభద్రవరం పిసా గ్రామసభను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్సకృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,సందీప్, బొగ్గుల మల్లయ్య,గోపి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటి సౌభాగ్యం

### జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా ధర్మకంచ 13వ వార్డు లో మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు. పిసిసి సభ్యుడు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, 16వ వార్డు మాజీ కౌన్సిలర్ గాదెపాక రామచందర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు లొనే శ్రవణ్ కుమార్ ,13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిద్దెపాక స్టాలిన్ , జనగామ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన ప్రకాష్ యాదవ్ , గార్లు పాల్గొని , తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రభుత్వం వార్డు సభలు , మరియు గ్రామ సభలు , నిర్వహించి ప్రజల అవసరాలు ఎరిగి ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించి ప్రజల జీవితాలల్లో వెలుగులు నింపుతుందని వారు అన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను ప్రతిపక్షాలు అభినందించపోగా అక్కసు వెల్లకక్కుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పబ్బం గాడుపూకుంటున్నారని , ఇలానే చేస్తే ప్రజల ఆగ్రహనికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో వంగపల్లి శ్యామ్,దీపారాణి,గడ్డం ప్రేమలత,17వ వార్డు మహమ్మద్ కమలుద్దిన్ , బీసీ సెల్ వార్డు అధ్యక్షులు దుస్స నరేష్, ఎనగందుల బిక్షపతి,ఎస్సీ సెల్ నాయకులు గడ్డం రాజు, , గడ్డం బిక్షపతి , యువజన కాంగ్రెస్ మండల నాయకులు అరవింద్ గౌడ్ ,16వ వార్డు బిసి





కందుల రవి, నాగిళ్ల శ్రీనివాస్,వార్డు యూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి గొంగళ్ల సాయి చరణ్ బన్నీ, పులి శ్రావణ్ , నమిలే యాదగిరి సెల్ నాయకులు ఎదునూరి యాదగిరి, స్థానిక రేషన్ డీలర్ మరియు రేషన్ షాప్ డీలర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాలలో ఉచిత వైద్య శిబిరాలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల





సంగారెడ్డి కి చెందిన ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు మూడు మరియు నాలుగుల ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలభాగూర్ చింతలపల్లి మరియు అంగడిపేట లలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలలో 6వ రోజు ఉచిత దంత మరియు వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. కలభాగూర్ మరియు అంగడిపేట గ్రామాలలో ఎం ఎన్ ఆర్ దంత వైద్య కళాశాల వారి సహాయంతో గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు ఉచిత దంత వైద్య పరీక్షలను చేయించడం జరిగిందని ,దంత సమస్యలు ఉన్నవారికి వైద్య సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపినారు. అదే విధంగా గ్రామంలో సామాజిక ఆర్థిక సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించుటకు ర్యాలీలను నిర్వహించడమే కాకుండా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకు యోగా మరియు మెడిటేషన్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు.అదేవిధంగా మహిళా న్యాయ సేవా సదన్ లో జరుగుతున్న బాలికల ప్రత్యేక శీతాకాల శిబిరంలో సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి వారి సహకారంతో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు. మహిళా న్యాయ సేవా సదన్ నిర్వహణ అధికారి కృపా వర్మ మాట్లాడుతూ విద్యార్థినులకు తమ ప్రాంగణములో ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని నిర్వహించడంతోపాటు వివిధ సమస్యలపై విద్యార్థినులకు వివిధ విభాగాలకు చెందిన అధికారులతో అవగాహనను కల్పించడం చాలా అభినందనీయమని తెలిపినారు. విద్యార్థినులకు ప్రాథమిక వైద్య కేంద్రానికి చెందిన డాక్టర్ గాయత్రీచే వారి సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలను చేయడం అభినందనీయమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయ సేవ విభాగము నిర్వాహకులు కృపా వర్మ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణ డాక్టర్ జగదీశ్వర్ సదయ కుమార్ విద్యార్థినులు పాల్గొన్నారు.



## సదాశివపేట మండలం సూరారం గ్రామంలో ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమం

సాక్ష్యం న్యూస్, సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో సురారం గ్రామంలోదేశ చరిత్రలో పేదవాడి ఆకలి ఆత్మగౌరవం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు దామోదర్ రాజా నరసింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు ఆదేశాల మేరకు ఈరోజు సూరారం గ్రామంలో షాప్ నెం: 23 డీలర్ ముస్తఫా ఉచిత సన్న బియ్యం పంపిణీ కా ం ్ య ( క ్ వ ు వ ు ు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమములో ఎంపీటీసీ మాజీ మొగుదుమ్ పటేల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ విఠల్ మరియు కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ మాజీ షేబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజయ్య గౌడ్ ఆసిఫ్ లింగం అయిప్ ప్రభు స్వామి షఫీ మోసిన్ పాండు గ్రామ ప్రజలు యువజన నాయకులు తదితరులు కార్యక్రమం పాల్గొనడం జరిగింది.



## యువత సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లాలో తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ ఎస్ ఎస్ విభాగాలు రెండు మూడు3 మరియు నాలుగుల ఆధ్వర్యంలో కలబాగోర్, చింతలపల్లి అంగడిపేట్ గ్రామాలలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాలలో ఆరవ రోజు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని



కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోలీస్ విభాగము సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి మాట్లాడుతూ యువత సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులు ఎవరైనా మనకు సంబంధించిన విషయాలను అడిగినప్పుడు వాటికి స్పందించరాదని, అదేవిధంగా మన సెల్ ఫోన్లకి ఎటువంటి లింకులు వచ్చిన వాటిని ఓపెన్ చేయరాదని తెలిపినారు. ఏపీకే ఫైల్స్ అనేవి వైరస్ తో కూడినమని, వాటిని డౌన్లోడ్ చేసుకోరాదని, అపరిచితులు మనకు పార్ట్ టైం ఉద్యోగాలు ఇస్తామని, మీకు ఇతర సహాయాలు చేస్తామని పేర్కొన్న వాటికి స్పందించరాదని తెలిపినారు. ప్రధానంగా యువత బెట్టింగ్ అప్స్ విషయంలో, షేర్ మార్కెట్ కి సంబంధించిన సమాచార విషయములో జాగ్రత్తగా ఉండాలని ,మన ఫోన్లకు వచ్చే మెయిల్స్ కి గాని, ఎస్ఎంఎస్ లు గాని ఎట్టి పరిస్థితుల్లో స్పందించరాదని, మనము సైబర్ క్రైమ్ కి గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. అదేవిధంగా ఎనీ డెస్క్ ఆప్ అనే ఆప్ ను ఎట్టి పరిస్థితుల్లో మనం డౌన్లోడ్ చేసుకోరాదని, దానివల్ల మనకు సంబంధించిన సమాచారము ఎదుటివారికి వెళ్లే అవకాశం ఉండి మనము సైపర్ నేరాల బారిన పడే అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీస్ విభాగానికి చెందిన రాజలింగం మాట్లాడుతూ సైపర్ నేరాలనేవి ప్రస్తుతం తరచుగా జరుగుతున్నాయని ,బెట్టింగ్ యాప్ ల వలలో బడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, కావున వీటన్నింటిపై జాగ్రత్తగా వహించినప్పుడే మనం భద్రతతో ఉండే అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ విభాగానికి చెందిన ఇన్స్పెక్టర్ రవిగారు, ఎస్సై సర్దార్ డిపార్ట్మెంట్ కి చెందిన వెంకటేష్ ఉదయ్, శిరీష, భవాని, మహేష్, మహిళా న్యాయ సేవ సదన్ ప్రధాన నిర్వాహకులు కృపా వర్మ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సన్న బియ్యం సంబరాలు

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా కేంద్రంలో జనగామ మండలం అడివికేశ్వాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో ప్రజా పాలనలోలి భాగంగా పేద ప్రజలకి ప్రతి



ఒక్క కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గారితో పాటు పాల్గొని సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు,ప్రజలు ,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## పేదల ఆరోగ్య నికి శ్రీరామరక్ష సియంఆర్ఎఫ్: శాంతి శ్రీనివాస్ రెడ్డి

బోయిన్ పల్లి ఏప్రిల్ 2 (సాక్ష్యం న్యూస్):
పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని



అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బోయిన్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్వాల్ నివాసి రాములమ్మ కు మంజూరైన రూ.24 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కు ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.

## ఏఐసిసి పిలుపుమేరకు జై బాపూ-జై భీమ్-జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర

కంటోన్మెంట్ ఏప్రిల్ 2 (సాక్ష్యం న్యూస్):
భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపూ- జై భీం- జై సంవిధాన్ అభియాన్ లో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో కార్యక్రమ కో ఆర్డినేటర్, ఆర్యవైశ్య ఛైర్ పర్సన్ కల్వ సుజాత, ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. బాపూజీ నగర్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి ప్రారంభించిన పాదయాత్ర బోయిన్ పల్లి చౌరస్తాలోని అంబేద్కర్



విగ్రహం వరకూ సాగింది. బిజెపి విధానాలు రాజ్యాంగ, దళిత వ్యతిరేక విధానాలని, 400 సీట్లు వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని అనడంతో పాటు, డా. బిఆర్ అంబేద్కర్ ని పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి కులం పేరుతో మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని, రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు. కంటోన్మెంట్ బోర్డు కు ఎన్నికలు జరిగి పదేళ్లు దాటిన మళ్లీ ఎన్నికలు పెట్టకుండా నామినేటెట్ మెంబర్ తో నడుపుతూ ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఇలా ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే బిజెపి మాయలో పడకుండా దేశాన్ని , దేశ ప్రజలను కాపాడుకోవడానికి వాడవాడలా తిరుగుతూ ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తూ రాజ్యాంగ విలువలను తెలియ చేస్తూ చేపట్టిందే జై బాపూ- జై భీం- జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర అన్నారు. ఈ కార్యక్రమాని కంటోన్మెంట్ వ్యాప్తంగా చేపడుతామని కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటిఇంటికి వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు.

## హుజరాబాద్ పట్టణంలో ఒకేసారి రెండు చోట్ల చోరీ

హుజురాబాద్ సాక్ష్యం:
రెండు చోట్ల 25వేల నగదు ఐదు తులాల బంగారు వెండి మాయం. హుజురాబాద్:హుజురాబాద్ పట్టణంలోని నడిబొడ్డున ఒకేరోజు ఒకే సమయంలో రెండు చోట్ల దొంగలు తెగపడ్డారు. రెండు చోట్ల కౌంటర్లోని దాచిపెట్టిన 25 చొప్పున మాయం చేయగా అలాగే విలువైన వెండి కిరాణా వస్తువులను కూడా తీసుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ పట్టణంలోని అన్న పూర్ణ థియేటర్ చౌరస్తా పొరండ్ల సమ్మయ్య కు చెందిన రాఘేంద్ర కిరాణం అండ్ జనరల్ స్టోర్ షట్టర్ తాళాలు పగలగొట్టి దుకాణంలో చొరబడ్డ దుండగులు కౌంటర్లోని 25 వేల నగదును ఇతర విలువైన కిరాణా వస్తువులుఎత్తు వెళ్లినట్లు బాధితులు తెలిపారు. అలాగే వరంగల్ రోడ్డులోని దేవి స్కిల్స్ పక్కన ఉండే పరమేశ్వర ఎలక్ట్రికల్ దుకాణంలో షట్టర్ తలాల పల్లగొట్టి కౌంటర్ లో దాచి ఉంచిన 25వేల నగదు, 5 తులాల వెండిని దొంగలించినట్టు షాప్ యజమాని భగవాన్ రెడ్డి తెలిపారు. అయితే ఎలక్ట్రికల్ షాపు వద్ద అమర్చిన సిసి కెమెరాలు దొంగలు తాళాలు తెరిచే దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెల్లవారుజామున మూడున్నర నిమిషాల సమయంలో చోరీ జరిగినట్లుగా సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు గుర్తించారు. అలాగే చౌరస్తాలోని రాఘవేంద్ర కిరణం వద్ద రెండు గంటల 30 నిమిషాలకు చోరీ జరిగినట్లు సీసీ కెమెరా లో రికార్డు అయింది .ఒకపక్క రాత్రివేళలో పోలీసులు గస్తీ తిరుగుతున్నప్పటికీ ప్రధాన రహదారిలో బస్టాండ్ పక్కనే కూతబెట్టి దూరంలో ఉండే రెండు దుకాణాల్లో గంట తేడాతో రెండు చోట్ల చోరీకి తెగబడడం పలువురిని భయాందోళన గురిచేస్తుంది ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి సీసీ పుటేజ్ స్వాధీనం చేసుకొని దాని ఆధారంగా బాధితుల ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ పట్టణంలో ఒకేసారి రెండు చోట్ల చోరీ జరగడం ప్రజలను ఉ లిక్కిపటు గురి చేసింది.

## సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం రోజున లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులర్పించారు. అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## మెదక్ జిల్లా ఇంచార్జ్ సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎగ్జిటివ్ మీటింగ్

సాక్ష్యం (మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 2)
మెదక్ జిల్లా ఇంచార్జ్ సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అధ్యక్షులు



పరుశురాం గౌడ్ నాయకత్వ%శీ%, జిల్లా వైస్ ప్రసిడెంట్ ప్రేమ్ రాథోడ్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు భరత్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రావణ్ గౌడ్ మెదక్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ జరిగింది. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. మెదక్ నియోజకవర్గ వివిధ మండలాలకు చెందిన యూత్ అధ్యక్షులు ప్రతి ఒక్క మీటింగ్కు హాజరై పార్టీ కార్యచరణ పై మాట్లాడుతూ ప్రతి ఒక్క మండల అధ్యక్షులు తప్పనిసరిగా పార్టీసమావేశంలో వచ్చి పార్టీ యొక్క పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు త్వరలోనే వివిధ కమిటీలు వేయడం జరుగుతుందని మెదక్ జిల్లా ఇన్చార్జ్ సంతోష్ గౌడ్ తెలిపారు. పాపన్నపేట్ మండల యూత్ అధ్యక్షుడు కుమ్మరి విటల్ ఉపాధ్యక్షుడు దుర్గేష్ నాగరాజు సాయిలు ఇస్సాక్ జక్కిరియా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు అధికారులు,సిబ్బంది పగడ్బందీగా వ్యవహరించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా:
మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా నమోద్కైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, సూచించారు.పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న కేసులలో రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు



పోక్సో కేసులు,మిస్సింగ్ కేసులు, గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు,పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు,నేరాల నియంత్రణకు కోసం పకడ్బందీగా వ్యవహారించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని ,పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని త్వరగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి నింధితులను అరెస్టు చేసి త్వరగా చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పగడ్బందీగా వ్యవహరించాలని,నేరాల చేదనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపుడి గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలు

### గౌడ సంఘ అధ్యక్షులు రేఖ శ్రీనివాస్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సామాజిక న్యాయానికై పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలను గౌడ సంఘ అధ్యక్షులు రేఖ శ్రీనివాస్ అధ్యక్షతనలో బుధవారము సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావేదికపై ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా పాల్గొన్న బోడ పట్ల సుధాకర్ గౌడ్ వేదికను అనుసరించి మాట్లాడుతూ...మన గ్రామములో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ అనతికాలంలోనే సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఒక మధ్య తరగతి సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు, సమాజ శ్రేయస్సుకై మొగలు సైన్యంపై తిరగబడి విజయం సాధించి ప్రజలకు మంచి పాలన అందించాడు వారి స్ఫూర్తిని నెమరు వేసుకుంటూ రాజకీయ సమానత్వంలో సామాజికంగా,ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా



రాజకీయంగా కూడా మన గౌడ్ల కు ఒక ప్రత్యేక స్థానం కల్పించుకోవడంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమములో పెద్ద గౌడ్ బోడపట్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి రేఖ ఉప్పలయ్య గౌడ్, యూత్ అధ్యక్షుడు బోడ పట్ల చిరంజీవి గౌడ్, రేఖ ప్రవీణ్ గౌడ్ మరియు కమిటీ సభ్యులు రేఖ వెంకన్న గౌడ్, రేఖ నరేష్ గౌడ్, సోమగాని గణేష్ గౌడ్, భయ్యా గణేష్ గౌడ్, సోమగాని శీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చరిత్రలో మరో ఘట్టం పేదవాడి నోటికి సన్నబియ్యం

### ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు...డాక్టర్ రాంచంద్రునాయక్

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 02
దంతాలపల్లి ప్రతినిధి:



దంతాలపల్లి మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. చారిత్రాత్మకంగా మన సిఏం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా పేదవాడి కడుపునింపే ఉద్దేశంతో చేపట్టిన సన్నబియం పంపిణీ ఎంతో సదుద్దేశంతో చేపట్టినది అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని పథకాలలో పెద్దపీట వేసిందని అన్నారు.ఈ



కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు ఏ ఎం సి వైస్ చైర్మన్ తొర్రూర్ మరియు దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్,జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి, పొన్నేటి బాలాజీ, నియోజకవర్గ ఉ పాధ్యక్షులు హరికృష్ణ మండల నాయకులు మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న, నవీన్ రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు ఆంజి, పలుగ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ బి.రవి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్.2 సాక్ష్యం న్యూస్
జిల్లాకు నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వచ్చిన డాక్టర్ బి రవి బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో ముందంజలో ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మాచారిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, మాస్ మీడియా సెక్షన్ అధికారులు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది, ఎన్ హెచ్ ఎం సిబ్బంది ఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి,డాక్టర్ ప్రమీల,డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్,శ్రవణ్ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ , జిల్లా టీఎన్జీవోల అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ గ్రామంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మాన్ బ్యాగరి కిష్టయ్య వాళ్ల తండ్రి అనారోగ్యం కారణం వల్ల మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్





గుప్తా ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన బెస్త బాలమణి భర్త బాలేష్ అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి అనంతరం ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్ అశోక్ సెట్ ,విజయ్, రవీందర్ గౌడ్, బొగ్గుల శ్రీనివాస్ బొగ్గుల కుమార్, బాలేష్ ,గ్రామస్తులు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమం

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా గనుగుపహాడ్ గ్రామంలోరాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో ప్రజా



పాలనలో భాగంగా పేద ప్రజలకి ప్రతి ఒక్కకుటుంబానికిసన్నబియ్యం పంపిణీ. కార్యక్రమములో భాగంగా గానుగుపహాడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు, ప్రజలు ,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఫోన్లు జాగ్రత్తగా పెట్టుకోండి

### మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్

సాక్ష్యం (పాపన్నపేట, ఏప్రిల్ 2):
ప్రజల తమ చరవాణిలు సురక్షితంగా భద్రపరుచుకొవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు.బుధవారం పాపన్నపేట ఠాణాలో విలేకరుల



సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు.సిఈఐఆర్ వెబ్ పోర్టల్ ఉపయోగించి 22 ఫోన్లు రికవరీ చేశామన్నారు.ఠాణాలో బాధితులకు ఫోన్లు అందజేశారు. మొబైల్స్ చోరీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐఎంఈఐ నెంబర్ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.ఈసందర్భంగా మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కానిస్టేబుల్ దుర్గాప్రసాద్ తదితరులు ఉ న్నారు.

## ప్రమాదాల నివారణకు తక్షణమే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

### సీపీఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి

వేములపల్లి ఏప్రిల్ 2 సాక్ష్యం:
మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సర్వీస్ రోడ్డు వేయించాలని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి బుధవారం తాసిల్దార్ పుష్పలత కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేస్తామని చెప్పిన ఆనాటి కాంట్రాక్టర్ సర్వీస్ రోడ్డు నిర్మించకుండానే పెండింగ్లో పెట్టడం తో హైవే పై వెళ్తున్న బాటసారులతో పాటు ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు, హైవే వెంట సర్వీస్ రోడ్డు పై నడవడానికి కూడా చోటు లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడుస్తున్నప్పటికీ అవగాహన లేని కొంత మంది డ్రైవర్లు అతివేగంతో అజాగ్రత్తతో వాహనాలను నడుపుకుంటూ ఎంత జాగ్రత్తగా వెళ్తున్నప్పటికీ కార్ల డ్రైవర్లు అతివేగంతో వెళ్తూ జాగ్రత్తగా వెళు తున్న ద్విచక్ర వాహనదారులకు బాటసారులను కూడా టక్కర్ చేసుకుంటూ వెళ్లడంతో ప్రమాదానికి గురైన వ్యక్తులు మృతి చెందడంతో పాటు కుటుంబ సభ్యులు వీధిపాలవుతున్నారని ఇప్పటికే ఒక్క నెలలోనే పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని మరి కొంతమంది రోడ్డు పాలు కాకుండా ఉండాలంటే తక్షణమే హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు, అధికారులు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా బాధిత కుటుంబాలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత కమిటీతో బ్లాక్ స్పాట్ల్ లు పరిశీలించిన ఎస్ఐ వెంకటేశ్వర్లు

వేములపల్లి ఏప్రిల్ 2 తెలంగాణ సాక్ష్యం:
రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వేములపల్లి ఎస్సై



డి వెంకటేశ్వర్లు తెలిపారు.బుధవారం గ్గబావిగూడెం,శెట్టిపాలెం,వేములపల్లిలో రోడ్డు భద్రత కమిటీతో బ్లాక్ స్పాట్లను గుర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలుఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించామన్నారు.బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.రోడ్డు వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు ప్రజలు ప్రమాదాలను బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు.ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంల ధ్వజ స్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవం

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 2):
మెదక్ జిల్లా పాపన్నపేట గ్రామంలో ప్రాచీన శ్రీ వేంకటేశ్వర స్వామి



దేవాలయంలో తేదీ 5 శనివారం నుండి తేదీ 7 సోమవారం వరకు రంగంపేట పీఠాదిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి ఆశి:పూర్వక పర్యవేక్షణలో ధ్వజస్తంభ,శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ అర్చకులు విశ్వనాథ శర్మ చెరువుపల్లి,నవీన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 సాక్ష్యంన్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ నూతన ఆలయ నిర్మాణానికి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ను బుధవారం మరిపెడ మండలం బీచ్ రాజుపల్లి గ్రామంలో యాదవ సంఘం కమిటీ సభ్యులు కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన గుడిపూడి నవీన్ రావు గుడి నిర్మాణానికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ



సందర్భంగా గుడిపూడి నవీన్ రావుని యాదవ సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్,కొమ్ము చంద్రశేఖర్,కోడి శ్రీకాంత్,వల్లపు లింగయ్య, కొమ్ము లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము ఐలయ్య,కోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట హుట గ్రామంలో



సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకలు బడుగు బలహీన వర్గాల కోసం బహుజనుల కోసం అహర్నిశలు పోరాటం చేసిన బీరోదాతుడు బహుజన నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అట్టి బహుజన నాయకులు మనమంతా స్మరించుకొని వారి స్ఫూర్తిని తెలంగాణ సమాజానికి అందించుటకు మన బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వారి వర్ధంతిని ఈరోజు ఘనంగా జరుపుకుంటున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో గంగాధర జనార్ధన్ పులి శ్రీనివాస్ మండల సారయ్య గంధసిరి వెంకన్న జక్కుల నాగరాజు వెన్నెసాగర్ బొమ్మనపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## పరీక్షలకు ఏర్పాట్లు చేపట్టి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

జిల్లా అదనపు(రెవెన్యు) కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్.2 సాక్ష్యం న్యూస్:
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి పదవ



తరగతి , ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి. జిల్లాలో ఈనెల 20-04-2025 నుండి 26-04-2025 తారీకు వరకు జరిగే థియరీ, అదేవిధంగా 26-04-2025 నుండి 03-05-2025 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యు అడిషనల్ కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ అన్నారు.
బుధవారం ఐ.డి.ఓ.సి మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షల సెంటర్లు 1)ప్రభుత్వ ఉన్నత పాఠశాల.
2)జడ్పీహెచ్ఎస్ జమాండ్లపల్లి మరియు 3) తొర్రూరు పట్టణంలో జెడ్పిహెచ్ఎస్ తొర్రూర్ ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షలు నిర్వహించబడునని అలాగే ఇంటర్మీడియట్ కు సంబంధించి మహబూబాబాద్ పట్టణంలో 1) టి ఎస్ ఎం ఎస్ అనంతారము నందు 2) జెడ్పిహెచ్ఎస్ ఉన్నత బాలికల పాఠశాల మహబూబాబాద్ 3) తొర్రూరు పట్టణంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తొర్రూరు నందు పరీక్షలు నిర్వహించబడునని అన్నారు. ఈ



పరీక్షా కేంద్రాలలో విద్యుత్, మంచినీటి సౌకర్యం ,సెంటర్ల విద్యార్థులకు అందుబాటులో ఆర్ టిసి బస్సులను. పరీక్షా సమయాల్లో కరెంటు నిరంతరాయంగా సరఫరా ఏర్పాట్లు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టి పరిక్షలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పరీక్షా సెంటర్లోకి సెల్ ఫోన్ గాని ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ గాని అనుమతించకుండా పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రాతా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సెంటర్లలో హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు తమ సిబ్బందితో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి మదార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి, మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శివ ప్రసాద్, పోలీస్, పోస్టల్, విద్యుత్, మునిసిపల్ అధికారులు, పరీక్షల్ విభాగం సూపరింటెండెంట్ వినోద్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్.2 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గార్ల



మండలంలోని ఆశ్రమ హై స్కూల్, కె.జి.బి.వి, ఎస్.సి బాలికల, బాలుర వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ స్టోర్ గదిని, డైనింగ్ హాలు, క్లాస్ రూంలు, పరిశీలించి అధికారులు, వంట వండే సిబ్బంది తో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. టాయి లెట్, బాత్రూం లను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు నీటి కొరత లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు
విద్యార్థులతో మాట్లాడి ప్రత్యేక శిక్షణ, తరగతుల నిర్వహణ, ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన, మధ్యాహ్న భోజనం, తదితర విషయాలపై విద్యార్థులను ఆరాతీశారు. విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బోధనా సిబ్బందికి సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని ఎస్.సి (ఎ%ం%సి), ఎస్.టి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళను తనిఖీ చేసి విద్యార్థులతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం అందించే నాణ్యమైన భోజన వివరాలను అని అడిగి వంట పదార్థాలను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అధికారులతో అన్నారు. ఈ తనిఖీ లో వసతి గృహాల ప్రిన్సిపాల్స్, వార్డెన్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలి

-మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 సాక్ష్యం న్యూస్
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర డీలర్లకు సూచించారు. బుధవారం మరిపెడ మండలం వీరారం, భూక్యతండ రేషన్ దుకాణాలను ఆర్ఐ ముందుగా సందర్శించారు. కోటాకు అనుగుణంగా బియ్యం నిలువలపై ఆరా తీశారు. ఆయా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకులు, డీలర్లతో



కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా అర్హులైన ప్రతి కార్డుదారుడికి సన్నబియ్యం అందించాలన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బోల్లం కొమరయ్య, ఏర్పుల లింగయ్య, రేషన్ డీలర్ బుర్ర యాదగిరి, నల్లాల వెంకన్న, వీఆర్ఏ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 సాక్ష్యం న్యూస్
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మొద్దంటూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన వామపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక గోవిందరెడ్డి షాప్ సెంటర్లో నిరసన చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపాలని ప్రజాసంఘాల నాయకులపై కేసులను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా సర్వే నెంబరు 25 లో 400 ఎకరాల యూనివర్సిటీ ప్రభుత్వం అమ్మటానికి వేలం వేస్తుందని వీరయ్య ఆరోపించారు. భూములను అమ్మటం వలన పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు చదువుకోవటానికి పోతాయని పరిశోధన సంస్థలను ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ భూమి పరిరక్షణ కోసం విద్యార్థుల విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎం భవిష్యత్తులో పార్టీ మద్దతు అందిస్తామని ఉంటామన్నారు
ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్నకందాల రమేష్, కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్న, వడ్లకొండ గంగారాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

### వేసవి నేపథ్యంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### ఎన్ఆర్ఈజీఎస్, పెన్షన్స్, యూనిఫామ్స్,సెర్ప్ కు సంబంధించిన పనులు వేగవంతం చేయాలి

### మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్స్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిపిఎంలు, ఏపీఓలు, తదితర అధికారులతో కలిసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు, త్రాగునీరు సరఫరా, ఎన్ఆర్ఈజీఎస్, పెన్షన్స్, సెర్ప్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో నిరుద్యోగులైన యువతీ, యువకుల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు, ప్రదేశాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు పూర్తి గైడ్ చేయుటకు సిబ్బంది నియమించాలని సూచించారు. జిల్లా ప్రత్యేక అధికారులు ఉదయం,సాయంత్రం రాజీవ్ యువ వికాసం పై నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం, ఈ సంవత్సరం వేసవికాలం యాక్షన్ ప్లాన్ ప్రకారం మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఉన్న ప్రాంతాలను గుర్తించి స్థానిక సోర్స్ ప్రాతిపదిక సిద్ధం చేసుకుని ప్రజలకు త్రాగునీరు అందించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. త్రాగునీరు సమస్య ద్వారా సరఫరా చేయాలని అన్నారు. రానున్న ఒకటి రెండు మాసాలలో వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, సెర్ప్ పెన్షన్, సదరం, యుడిఐడి పోర్టల్ ద్వారా సర్టిఫికెట్లు తదితర అంశాలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని నిజమైన



లబ్ధిదారులకు వేగంగా సేవలను అందించాలన్నారు. జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు రేపటినుండి ప్రత్యేక కార్యాచరణ ప్రకారము రాజీవ్ యువ వికాసం పథకం, త్రాగునీరు సరఫరా, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి ఉదయం సాయంత్రం నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, (రెవెన్యూ),లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మచారి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస్, దేశ రామ్, మండల ప్రత్యేక అధికారులు మరియున్న, సురేష్, శ్రీమన్నారాయణ, విజయనిర్మల, ఇరిగేషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆమె లక్ష్యం, గమ్యం...

# ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు





**సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జైసామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గ్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై**

ఆమె లక్ష్యం, గమ్యం... ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు: సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై' అంటూ ఆమె చేసిన నినాదం కొండ కోనల్లో ప్రతిధ్వనించింది. రెట్టించిన ఉత్సాహంతో మరో రెండు పర్వతాల అధిరోహణకు సిద్ధమవుతున్న తెలుగు యువతి పడమటి అన్విత సాహసోపేతమైన కథ ఇది...

''పర్వతారోహణకు ధైర్య సాహసాలతోపాటు వాతావరణ పరిస్థితులను తట్టుకొనే దారుఢ్యం, ఓర్పు, సమయస్ఫూర్తి ఉండాలి. దాని కోసం నిరంతరమైన సాధన అవసరం అవుతుంది. దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాలో ఉన్న అకాంగోవా పర్వతారోహణ కూడా ఎన్నో సవాళ్ళు విసిరింది. ఈ నెల (2025 జనవరి) 10వ తేదీన మన దేశంలో బయలుదేరి... 12వ తేదీన అర్జెంటీనా చేరుకున్నాను. సముద్ర మట్టానికి 6,961 మీటర్ల ఎత్తులో ఉన్న అంకాగోవా పర్వతాన్ని ఎక్కడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేశాను. మా బృందంలో మొత్తం తొమ్మిదిమంది ఉన్నాం. అయిదుగురు మహిళలం, నలుగురు పురుషులు. మేము 13వ తేదీన బేస్‌క్యాంప్ నుంచి పర్వతారోహణ ప్రారంభించాం. మైనస్ 25 నుంచి మైనస్ 30 డిగ్రీల అతి శీతలమైన వాతావరణంలో, తీవ్రమైన చలిగాలుల మధ్య మా యాత్ర సాగింది. బేస్‌క్యాంపనకు, గమ్యానికి మధ్య 70 శాతం భాగం మంచుతో కప్పేసి ఉంది. మిగిలిన భాగమంతా జారుడుగా ఉన్న రాళ్ళ మార్గం. దాదాపు 6 వేల మీటర్ల ఎత్తుకు చేరుకొనేసరికి... పరిస్థితులను భరించలేక ఆరుగురు వెనుతిరిగారు. ఇద్దరు పురుషులు, నేను మాత్రమే గమ్యాన్ని చేరుకోగలిగాం. 13 రోజులపాటు సాగిన మా ఆరోహణ.... మన గణతంత్ర దినమైన జనవరి 26వ తేదీ ఉదయంఅకాంగోవా శిఖరాగ్రం దగ్గర ముగిసింది. అక్కడ మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాను. 'భారత్ మాతాకీ జై' అని నినదిస్తూ మన దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాను. ఆ క్షణంలో... నాలో ఏదో మహత్తరమైన భావోద్వేగం.

భువనగిరి ఖిల్లా మీద...

మాది తెలంగాణలోని యాదాద్రి-భువనగిరి జిల్లా భువనగిరి. నాన్న పడమటి మధుసూదన్‌రెడ్డి వ్యవసాయం చేస్తారు. అమ్మ చంద్రకళ అంగన్వాడీ టీచర్. నాలుగేళ్ళ క్రితం ఎంబీయే పూర్తి చేశాను. పర్వతారోహణ పట్ల నా ఆసక్తిని గమనించిన ట్రాన్సెండ్ అడ్వంచర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి. ఎవరెస్టర్ శేఖర్‌బాబు ఆ దిశగా ప్రోత్సహించారు. ఆయన పర్యవేక్షణలో భువనగిరి ఖిల్లా మీద నా ప్రాథమిక శిక్షణ సాగింది. అప్పుడే ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. దేశ, విదేశాల్లోని అనేక పర్వతాల ఆరోహణతో నా సామర్థ్యానికి మెరుగులు దిద్దుకున్నాను. ఆఫ్రికా ఖండంలో... సముద్రమట్టానికి 5,896 మీటర్ల ఎత్తులో ఉన్న ఖిలిమంజారోను 2020 జనవరిలో అధిరోహించడంతో నా సప్త ఖండాల పర్వతారోహణ మొదలయింది. 2021 డిసెంబరు 7న 5,642 మీటర్ల ఎత్తైన ఎల్‌బ్రస్ (యూరప్), 2022 మే 16న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 8,848.86 మీటర్ల ఎవరెస్ట్ శిఖరం (ఆసియా ఖండం), 2022 డిసెంబరు 17న సముద్రమట్టానికి 4,892 మీటర్ల ఎత్తులో ఉన్న విన్సన్ (అంటార్కిటికా) పర్వతాలను అధిరోహించాను. అయిదవదిగా... దక్షిణ అమెరికా ఖండంలోని అకాంగోవా కూడా పూర్తయింది. దీనికి హైదరాబాద్‌కు చెందిన అన్విత కన్‌స్ట్రక్షన్స్ ఆర్థిక సాయం చేసింది. ట్రాన్సెండ్ అడ్వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రమోటర్‌గా వ్యవహరించింది. ప్రస్తుతం అన్విత ట్రాన్సెండ్ అకాడమీ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్నాను. ఇంకా... ఉత్తర అమెరికా ఖండంలోని అలస్కాలో... సముద్ర మట్టానికి 6,990 మీటర్ల ఎత్తులో ఉన్న డెనాలీ పర్వతాన్ని, ఆస్ట్రేలియాలో సముద్రమట్టానికి 2,228 మీటర్ల ఎత్తైన ఖోజిస్కో పర్వతాన్ని అధిరోహించాలి. త్వరలోనే వాటిని కూడా ఎక్కి... నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటాను.''

# బాల్యంలోకి తొంగిచూద్దామా!

కార్పొరేట్ ప్రపంచంలో 'పని ఒత్తిడి' కామన్ అయిపోయింది. ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో.. 'కిడల్టింగ్' వారికి భరోసా ఇస్తున్నది. పాశ్చాత్య దేశాల్లో ఎప్పటినుంచో ఉన్న ఈ ట్రెండ్.. మన దగ్గర ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్నది. పెద్దవాళ్లను బాల్యంలోకి తీసుకెళ్లే ఈ నయా ట్రెండ్ సంగతులివి..పార్క్‌లో వాకింగ్ చేస్తున్నప్పుడు.. పిల్లల ప్లేగ్రౌండ్‌లో ఒకరిద్దరు పెద్దవాళ్లు కనిపిస్తుంటారు. ఊయల ఊగుతూ..స్లైడింగ్‌పై నుంచి జారుతూ.. పిల్లల్లో చిన్నపిల్లల్లా కలిసిపోయి.. ఆడుకుంటూ ఉంటారు. ఆ క్షణం.. తమకున్న అన్ని టెన్షన్లనూ పక్కన పెట్టేస్తారు. మనస్తత్వ నిపుణులు చెబుతున్న 'కిడల్టింగ్ ట్రెండ్' అదే! పిల్లలతో కలిసి సైకిల్ తొక్కడం, బొమ్మలు గీయడం, క్యారమ్స్ ఆడటం, లెగోస్‌తో బొమ్మలు చేయడం.. ఇలాంటి చిన్ననాటి ఆటలు, పెద్దవాళ్ల గతాన్ని తవ్వితీస్తాయి. తాము స్వేచ్ఛగా, ఆనందంగా గడిపిన సమయంలోకి తీసుకెళ్తాయి. బాల్య జ్ఞాపకాల్ని తట్టిలేపుతాయి.ముఖ్యంగా నెలవారీ టార్గెట్‌లు, ఆడిట్ లాంటి ఒత్తిడిని పెంచే పనులు ఉన్నప్పుడు.. 'కిడల్టింగ్' ఉపశమనం ఇస్తుందని మానసిక నిపుణులు అంటున్నారు. వాకింగ్ తర్వాత కాసేపు పార్కులోనే ఆడుకోవడం, బోర్డ్ గేమ్‌లలో మునిగిపోవడం వంటి ఏ రకమైన చర్య అయినా.. మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంది. అంతేకాకుండా.. చిన్నపిల్లల్లా ఆనందించడం వల్ల వారిలో 'నోస్టాల్జియా' భావాలు పెరుగుతాయి. ఇవి గతానికి-వర్తమానానికి మధ్య బలమైన సంబంధాన్ని ఏర్పరుస్తాయి. బాధలో ఉన్నవారికి ఓదార్పునిస్తాయి. భరోసానిస్తాయి. మానసిక ఆరోగ్యానికీ ఎంతో మేలుచేస్తాయి. కిడల్టింగ్.. శరీరంలో డోపమైన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది.. మనిషిలో ఒత్తిడి, విచారం, కోపం, ఆందోళనను తగ్గిస్తుందట.



### సంస్థల ప్రోత్సాహం కూడా..

కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా పెద్దవాళ్లను కిడల్టింగ్ దిశగా ప్రోత్సహిస్తున్నాయి. అమెరికాలో టాయ్ అసోసియేషన్ ఓ సర్వే నిర్వహించింది. అక్కడ పిల్లల బొమ్మలు, ఆట వస్తువులను కొనుగోలు చేసిన 2,000 మంది తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించింది. వారిలో 58 శాతం మంది.. పిల్లల కోసం కాకుండా, తమ కోసమే బొమ్మలు, ఆట వస్తువులు కొనుగోలు చేశారని నివేదించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దలు ఆడుకునేలా 'బల్లీ బాలర్సన్' కేంద్రాలను ఏర్పాటుచేశారు. వీటిని ప్రతినెలా వేలాదిమంది సందర్శిస్తున్నారు కూడా! మరెందుకు ఆలస్యం.. ఆఫీస్, ఆర్థిక, కుటుంబ సమస్యలన్నీ మరిచిపోండి. రోజులో కొంత సమయమైనా చిన్నపిల్లల్లా గడపండి. మళ్లీ బాల్యంలోకి వెళ్లండి.. ఒత్తిడిని జయించండి.


# చెప్పుల్లో సేఫ్టీ ఫీచర్!



ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఇప్పటికీ 'మహిళల భద్రత' గాలిలో దీపమే! దేశంలో రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతుండటం.. ఆందోళన కలిగించే అంశమే! ఈ క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పాఠశాల విద్యార్థులు.. మహిళల భద్రతకు భరోసా ఇచ్చే లక్ష్యంతో ఒక ప్రత్యేకమైన ఆవిష్కరణ చేశారు. ఇంటిగ్రేటెడ్ ఎస్ఓఎస్ (సేవ్ అవర్ సోల్) సేఫ్టీ ఫీచర్‌తో.. సరికొత్త చెప్పులకు రూపకల్పన చేశారు.ఇవి ఆపదలో ఉన్న ఆడవాళ్లకు అండగా నిలుస్తాయని ఆవిష్కర్తలు అమృత్ తివారీ, కోమల్ జైస్వాల్ అంటున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ చెప్పుల్లో.. కాలికింద ఎస్ఓఎస్ బటన్‌ను ఏర్పాటుచేశారు. ఈ బటన్‌ను ప్రత్యేక యాప్‌ద్వారా ఫోన్‌కు కనెక్ట్ చేస్తారు.మహిళలు తమకు ఏదైనా ఆపద పొంచి ఉన్నట్టు భావిస్తే.. వెంటనే ఈ బటన్‌ను ప్రెస్ చేస్తే చాలు. యాప్‌లో అప్పటికే సేవ్ చేసి ఉన్న కుటుంబసభ్యులు, స్నేహితుల నెంబర్లకు హెచ్చరిక మెసేజ్‌లు వెళ్తాయి. సందేశం అందుకున్నవాళ్లు వెంటనే అప్రమత్తం అవుతారు. అంతేకాదు.. వారు ఉన్న లొకేషన్‌తోపాటు ఆడియోను రికార్డ్ చేసి మరీ పంపిస్తుంది. అలా.. ఆపదలో ఉన్నవారు ఎక్కడ ఉన్నారో? వారి చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఇందులో మరో సేఫ్టీ ఫీచర్.. ఈ చెప్పులు 'స్టన్ గన్' మాదిరిగానూ పనిచేస్తాయి. దాడిచేసే వ్యక్తిని అడ్డుకోవడానికి చిన్న విద్యుత్ షాక్‌ను ఇస్తాయన్నమాట. భవిష్యత్తులో.. ఈ చెప్పుల్లో కెమెరాను ఇన్‌స్టాల్ చేయాలని భావిస్తున్నట్లు ఆవిష్కర్తలు చెబుతున్నారు. తద్వారా బాధితుల చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో చూడొచ్చు.

# బడ్జెట్ లైఫ్

**'కాదేదీ కవితకు అనర్హం' కవి మాట. 'లేదేదీ పన్నుకు అనర్హం' విత్తమంత్రి పాట. బడ్జెట్ ఘడియలు సమీపిస్తున్న కొద్దీ.. దలాల్ స్ట్రీట్‌లో బుల్, బేర్‌లు రేసుకు సిద్ధమవుతుంటాయి. కనీవినీ ఎరుగని బడ్జెట్ అని సమర్థించుకోవడానికి అధికార పక్ష సభ్యులు లెక్చర్లు ప్రిపేర్ అవుతుంటారు. పసలేని నస అని కొట్టిపారేయడానికి విపక్షాలూ కత్తులు నూరుతుంటాయి. ఇక సగటు ఉద్యోగి దగ్గరికి వచ్చేసరికి పుచ్చుపట్టిన తన ఆదాయానికి ఈసారైనా పన్ను పోటు తగ్గుతుందేమో అని ఆశగా ఎదురుచూస్తుంటాడు. ఇంటిని నడిపే ఇల్లాలైనా, ఉద్యోగం చేస్తున్న అతివైనా.. బడ్జెట్ సమీపిస్తున్నప్పుడు ఏదో ఆశిస్తుంది. ఎందుకంటే.. బడ్జెట్ ప్రభావాన్ని పరోక్షంగా అందరికన్నా ఎక్కువగా ఫేస్ చేసేది వీళ్లే. కొద్ది గంటల్లో నయా బడ్జెట్ ప్రవేశిస్తున్న వేళ ఆమె మనసులో ఏముందో తెలుసుకుందాం..**



బడ్జెట్ మరుసటి రోజు నుంచీ.. ఆమెకు సవాళ్లు ఎదురవుతాయి. ప్రతి ఉదయం ఆప్యాయంగా పలకరించే పాలవాడు.. ఎందుకో ఆ పూట పాలివాడిగా కనిపిస్తాడు. ఆ ఇల్లాలి అనుమానాలను నిజం చేస్తూ.. 'ఇవాళ్టి నుంచి లీటరుకు రెండు రూపాయలు ఎక్కువగా ఇవ్వాలమ్మా!' అని అడిగేస్తాడు. అన్నీ తెలిసినా 'ఏ.. ఎందుకు?' అని ప్రశ్నిస్తే.. 'బడ్జెట్' అంటాడంతే! లీటరుకు రెండు రూపాయలు.. రోజుకు లీటరున్నర.. నెలకు 90 రూపాయలు కృష్ణార్పణం అనుకుంటుంది. పాలవాడితో పేచీ పెట్టుకోవడం పెద్ద విషయం కాదామెకు. డిస్కషన్స్‌లో పడితే ఆఫీసుకు ఆలస్యం అవుతుంది. అందుకే, 'సర్లే చూద్దాం' అనేస్తుంది. ఎంతైనా మధ్యతరగతి గృహిణి, అందులోనూ ప్రైవేట్ ఉద్యోగిని ఇంతకన్నా ఏం చెప్పగలుగుతుంది?

పాలు గిన్నెలో పుచ్చుకొని వంటింట్లో ప్రవేశించడంతోనే.. నిండుకుంటున్న పప్పు దినుసులు, డబ్బాలో ఆఖరికొచ్చిన చాయపత్తా వెటకారంగా చూస్తాయి. తిరగమోత వేళ కాకముందే.. పోపులపెట్టెలో దాచుకున్న చిల్లర అల్లరి మొదలవుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అన్న విత్తమంత్రి మాటలకు కోరస్‌లా వినిపిస్తాయా నవ్వులు! ఎం.కామ్ చదివిన ఆ ఇల్లాలికి.. ఒక దేశం ఆర్థికంగా బలపడటానికి పాలకులు ఎంచుకునే వ్యూహం పన్ను అని తెలియనిది కాదు. కానీ, ఆ క్షణం మర్చిపోయినట్టు నటిస్తుంది. గుర్తుంటే గుండె బరువెక్కడం తప్ప ఏం చేయలేని పరిస్థితి.

పొయ్యి మీద టీ పొంగే సమయానికి వరండాలో ఆయనగారి పొగలు రింగులు చుడుతుంటాయి. సిగరెట్ల మీద ఏటా పన్నులు పెంచుతున్నా తాగేవాడు మానడే అని ఆమె ఫీలింగ్. ధరలు పెరిగాయని ధూమపానం మానేస్తారని అనుకోవడం హాస్యాస్పదం. బొక్కసం ఆదాయం పెంచుకునేందుకు సిగరెట్ల మీద ట్యాక్సు పెంచడం రివాజు. ధూమపానం అతనికే కాదు.. ఆ ఇంటి నెలసరి బడ్జెట్‌కు కూడా హానికరమే అని నిట్టూర్పు విడుస్తుంది! ఇక మద్యపాన ప్రియుల సంగతి సరేసరి! ఏటేటా పెరుగుతున్న పన్ను కడుతూ తామే సంక్షేమ సారథులని కాలరెగరేస్తున్న వారిని ఏమనగలం? ప్రజలను బలహీనతల నుంచి బయటపడేయకుండా.. పన్నులు పెంచి ఇదే కట్టడి మంత్రమని తరతరాలుగా విత్తమంత్రులు ప్రవచిస్తుండటం ఆ ఇల్లాలికే కాదు.. ఏ ఇంతికైనా కష్టమే అనిపిస్తుంది.

చదువుకున్నా, అక్షరం రాకున్నా.. పొదుపు సూత్రాలు అతివకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మదుపులోనూ ఆమె సిద్ధహస్తురాలు. చిన్న మొత్తాలు పోగేసి.. భవితను బంగారం చేయడంలో మహిళది అందవేసిన చేయి. ఆ ఆశతోనే కొద్దికొద్దిగా కూడబెట్టి బంగారం కొనాలని ఆశపడని తల్లి ఉండదు. కానీ, ప్రతినెలా పద్దుల పుస్తకం చూసుకుంటే.. లోటు బడ్జెట్ వెక్కిరిస్తూ కనిపిస్తుంది. నిత్యావసర సరుకుల మీద 5-18 శాతం ఉండే జీఎస్టీ.. బంగారం మీద మూడు శాతంగా ఎందుకుందో సామాన్యులకైతే అర్థం కాదు. పైగా రోజురోజుకూ ధర పెరుగుతున్న బంగారంపై మోజు చంపుకొని ఇమిటేషన్ ఆభరణాలు కొందామంటే వాటిపై జీఎస్టీ 12 శాతం. ఈ నేపథ్యంలో ఆభరణాల విషయంలో ఆమెకు పెద్ద సంతృప్తి మిగలదు.

గుండె ధైర్యం చేసుకుని బతుకుతున్న ట్యాక్స్ పేయర్స్ గుండెల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆదాయ పన్ను పరిమితుల్లో మార్పులు, పన్నుల తగ్గింపులు కోరుకుంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆ ఆశలేమన్నా తీరతాయేమోనని ఇల్లాలు ఆశపడుతూనే ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఖర్చులు తగ్గించుకోవాలని చూస్తుంటే ఆ ఇన్సూరెన్స్ మీదా ట్యాక్స్ ఉంది. అదన్నా తగ్గిస్తే మేలని సాధారణ గృహిణే కాదు ఉద్యోగాలు చేసే ఆడవాళ్లూ ఆశపడుతున్నారు. నిత్యావసర సరుకులపై విధించిన పన్నులు సడలించాలని ఆశగా ఎదురు చూస్తున్నారు.

భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తున్న ఇళ్లల్లో ఆర్థిక వ్యవహారాలు కాస్త అనుకూలంగానే ఉంటాయి. ఈ పన్నుల విధానంపై వారికి అంత కోపతాపాలు ఉండవని అనుకుంటే పొరపాటే. చింతల్లేని చిన్న కుటుంబం ఓ చిన్న కారు కొనుక్కుందామని వెళ్తే అక్కడ లగ్జరీ కారుకు, చిన్న కారుకు ఒకే ట్యాక్స్! సంపన్నులపై ఎందుకంత ప్రీతో అర్థం కాదు. ఉద్యోగులపై మరో పిడుగు పన్నుపోటు.

ఉద్యోగి ఆశించిన స్థాయిలో పన్ను పరిమితి పెరిగిన దాఖలాలు బడ్జెట్ చరిత్రలో లేదు. ఏటా పెంచే పరిమితి బెత్తెడైతే.. పెరిగే ద్రవ్యోల్బణం బారెడు. ఇన్నిట్లో ఏం మిగులుతుంది? ఇన్ని సంగతులు ఆలోచిస్తున్న ఆమెకు మర్నాడు దిన పత్రికల్లో విత్తమంత్రి కట్టుకున్న చీర రంగు, రకం వివరాలు ప్రత్యేకంగా ఇవ్వడం అదనపు క్షోభకు గురిచేస్తాయి అనడంలో సందేహం లేదు.

# ఆర్సీబీ జోరుకు బ్రేక్..

## 8 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ గెలుపు



ఐపీఎల్ 2025 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) జోరుకు బ్రేక్పడింది. బుధవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్లో సమష్టిగా రాణించిన గుజరాత్ టైటాన్స్.. 8 వికెట్ల తేడాతో ఆర్సీబీని చిత్తు చేసింది. బౌలింగ్లో సిరాజ్(3/19).. బ్యాటింగ్లో జోస్ బట్లర్.. ఆర్సీబీని చెడుగుడు ఆడేసారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసింది. లియామ్ లివింగ్ స్టోన్(40 బంతుల్లో ఫోర్, 5 సిక్స్లతో 54) హాఫ్ సెంచరీతో రాణించగా.. జితేష్ శర్మ(21 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 33), టీమ్ డేవిడ్(18 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్లతో 32) దూకుడుగా ఆడారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ మూడు వికెట్లు తీయగా.. సాయి కిషోర్(2/22) రెండు వికెట్లు పడగొట్టాడు. అర్షద్ ఖాన్, ఇషాంత్ శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం గుజరాత్ టైటాన్స్ 17.2 ఓవర్లలో 2 వికెట్లకు 170 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. జోస్ బట్లర్(39 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్లతో 73 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగగా.. సాయి సుదర్శన్(36 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 49)రాణించాడు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, జోష్ హాజెల్ వుడ్ తలో వికెట్ తీసారు.పవర్ ప్లేలోనే ఆర్సీబీ నాలుగు వికెట్లు కోల్పోవడం ఆ జట్టు విజయవకాశాలు దెబ్బతీసింది. సూపర్ ఫామ్లో ఉన్న ఫిల్ సాల్ట్తో పాటు విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్ పేలవ ప్రదర్శన ఈ మ్యాచ్కు టర్నింగ్ పాయింట్గా నిలిచింది.

ఈ టాప్-4 బ్యాటర్లలో ఒక్కరు క్రీజులో నిలబడినా ఫలితం మరోలా ఉండేది. సంచలన బౌలింగ్ ప్రదర్శనతో ఈ మ్యాచ్లో సిరాజ్ మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్గా నిలిచిపోయాడు. విధ్వంసకర బ్యాటింగ్తో ఆర్సీబీ లక్ష్యాన్ని చిన్నది చేసిన జోస్ బట్లర్ అన్సంగ్ హీరోగా నిలిచాడు. ఈ స్వల్ప లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ ఆడుతూ పాడుతూ చేధించింది.

కెప్టెన్ శుభ్మన్ గిల్(14) విఫలమైనా.. జోస్ బట్లర్తో కలిసి సాయి సుదర్శన్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. ఆరంభంలో కాస్త ఆచితూచి ఆడటంతో పవర్ ప్లేలో గుజరాత్ వికెట్ నష్టానికి 42 పరుగులే చేసింది. అనంతరం కాస్త దూకుడు పెంచిన ఈ జోడీ ఆర్సీబీ బౌలర్లపై భారీ షాట్లతో విరుచుకుపడింది. హాఫ్ సెంచరీ ముంగిట సాయి సుదర్శన్ను హాజెల్ వుడ్.. కీపర్ క్యాచ్గా ఔట్ చేయగా.. షెర్ఫెన్ రుథర్ఫోర్డ్ సాయంతో జోస్ బట్లర్ చెలరేగాడు. భారీ సిక్సర్లు బాదిన అతను 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్లో రూథర్ఫోర్డ్ సైతం బ్యాట్కు పనిచెప్పడంతో ఆర్సీబీ బౌలర్లు ఏం చేయలేకపోయాడు. హాజెల్ వుడ్ వేసిన 18వ ఓవర్లో జోస్ బట్లర్ రెండు భారీ సిక్సర్లు బాది విజయాన్ని ఖాయం చేయగా.. రూథర్ఫోర్డ్ సిక్సర్తో మ్యాచ్ను ముగించాడు.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ఆర్సీబీకి ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. పిచ్ నుంచి లభించిన సహకారాన్ని గుజరాత్ టైటాన్స్ బౌలర్లు అందిపుచ్చుకున్నారు. సిరాజ్ వేసిన తొలి ఓవర్లోనే ఫిల్ సాల్ట్ ఇచ్చిన సునాయస క్యాచ్ను జోస్ బట్లర్ నేలపాలు చేశాడు. కానీ ఆ మరుసటి ఓవర్లోనే విరాట్ కోహ్లీని(7) అర్షద్ ఖాన్ క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. అనంతరం సిరాజ్ తన వరుస ఓవర్లలో దేవదత్ పడిక్కల్(4)తో పాటు డేంజరస్ ఫిల్ సాల్ట్(14)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. రెండు లైఫ్లు వచ్చినా ఫిల్ సాల్ట్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దాంతో 35 పరుగులకే ఆర్సీబీ మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. పవర్ ప్లే అనంతరం రజత్ పటీదార్ను ఇషాంత్ శర్మ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జితేశ్ శర్మ, లియామ్ లివింగ్ స్టోన్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. జితేశ్ శర్మ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. 52 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని సాయి కిషోర్ విడదీసాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో జితేశ్ శర్మ క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన కృనాల్ పాండ్యా(5) తీవ్రంగా నిరాశపర్చాడు. సాయికిషోర్కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. టీమ్ డేవిడ్తో కలిసి లివింగ్ స్టోన్ చెలరేగాడు. ముఖ్యంగా రషీద్ ఖాన్ బౌలింగ్లో విరుచుకుపడ్డాడు. అతని బౌలింగ్లో లివింగ్ స్టోన్ 5 సిక్సర్లు బాదడం విశేషం. ఈ క్రమంలో అతను 39 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్లో టీమ్ డేవిడ్ ఉండటంతో.. ఆర్సీబీ 190 పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. కానీ 19వ ఓవర్ వేసిన సిరాజ్.. లివింగ్ స్టోన్ను కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఆ ఓవర్లో 4 పరుగులు మాత్రమే వచ్చాయి. ప్రసిధ్ కృష్ణ వేసిన ఆఖరి ఓవర్లో టీమ్ డేవిడ్.. వరుసగా 4, 6, 4 బాది ఆఖరి బంతికి ఔటయ్యాడు. ఈ ఓవర్లో 16 పరుగులే రావడంతో ఆర్సీబీ 169 పరుగులే చేయగలిగింది.


# సద్దుమణిగిన వివాదం

## హెచ్సీఏ, సన్రైజర్స్ వివాదం ఎట్టకేలకు పరిష్కారం



హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో సన్రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య చెలరేగిన వివాదం ఎట్టకేలకు క్లియర్ అయింది. ఇరువర్గాల ప్రతినిధుల మధ్య భేటీలో సమస్య పరిష్కారమైంది. అసలేం జరిగిందంటేహైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ వర్సెస్ సన్రైజర్స్ హైదరాబాద్ మధ్య చెలరేగిన టికెట్ల వివాదం ఎట్టకేలకు పరిష్కారమైంది. కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో హెచ్సీఏ బెదిరిస్తోందని..ఇలా చేస్తే హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని ఎస్ఆర్హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఇదే అదనుగా ఎస్ఆర్హెచ్ జట్టును ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. చిలికి చిలికి గాలివానలా మారిన ఈ వివాదానికి ఇప్పుడు శుభం కార్డు పడింది. ఇవాళ హెచ్సీఏ, ఎస్ఆర్హెచ్, బీసీసీఐ ప్రతినిధులు భేటీ అయ్యారు. ముగ్గురి మధ్య జరిగి త్రై పాక్షిక ఒప్పందం మేరకు నడుచుకునేందుకు అటు ఎస్ఆర్హెచ్ ఇటు హెచ్సీఏ ప్రతినిధులు అంగీకరించారు. దాంతో ఇకపై ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్లకు ఎలాంటి ఆటంకం ఉండదు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్ దేవరాజ్ నేతృత్వంలో చర్చలు జరగగా ఎస్ఆర్హెచ్ ప్రతినిధులు కిరణ్, శరవణన్, రోహిత్లు ఒప్పందాన్ని ఖరారు చేశారు. ఈ త్రై పాక్షిక ఒప్పందం ప్రకారం స్టేడియంలోని అన్ని కేటగిరీల్లో 10 శాతం టికెట్లు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. చాలా కాలంగా ఆచరిస్తూ వస్తున్నట్టే ప్రతి కేటగరీలో పాస్ విధానం కొనసాగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతిపాదించింది. ఎస్ఆర్హెచ్ సీఈవో షణ్ముగంతో ఫోన్ సంప్రదింపుల తరువాత 3900 కేటగరీ కాంప్లిమెంటరీ పాస్ విధానంలో ఎలాంటి మార్పులు ఉండవని తేలింది. ఎస్ఆర్హెచ్తో ప్రొఫెషనల్గా పూర్తిగా సహకారం అందించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంగీకారం తెలిపింది. గతంలో నెలకున్న వివాదాలు ఇక ముగిసినట్టేనని హెచ్సీఏ, ఎస్ఆర్హెచ్ సంయుక్తంగా ప్రకటించాయి.

# ప్రభ్సిమ్రాన్ సింగ్ కు హగ్తో ఆకాశానికెత్తిన ప్రీతిజింటా



ఐపీఎల్ 2025 లో భాగంగా 13వ మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మధ్య జరిగింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో టీం 172 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ ఓపెనర్ ప్రభ్సిమ్రాన్ సింగ్ తన తుఫాన్ ఇన్నింగ్స్తో లక్నో బౌలర్లపై విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 34 బంతుల్లో 202 స్ట్రైక్ రేట్తో 69 పరుగులు చేశాడు. ఈ సమయంలో ప్రభ్సిమ్రాన్ సింగ్ ఒక ఫోర్ కొట్టడం అందరికీ లగాన్ సినిమాను గుర్తు చేసింది. ప్రభ్సిమ్రాన్ సింగ్ ఇన్నింగ్స్ మ్యాచ్ను ఏకపక్షంగా మార్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇది మాత్రమే కాదు, ఈ ఇన్నింగ్స్లో, ప్రభ్సిమ్రాన్ లక్నోలో అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించిన రికార్డును కూడా సృష్టించాడు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతిజింటా నుంచి ఓ హగ్ కూడా అందుకున్నాడు. దీంతో ఈ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. పంజాబ్ కింగ్స్ తరపున ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రభ్సిమ్రాన్ సింగ్ మొదటి ఓవర్లోనే 1 ఫోర్, 1 సిక్స్ కొట్టడం ద్వారా తన వైఖరి ఏంటో చూపించాడు. ఆ తరువాత ఏమాత్రం ఆగలేదు. సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు. ఈ విధంగా అతను కేవలం 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో అతను లక్నో మైదానంలో అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించిన రికార్డును కూడా సృష్టించాడు. అంతకుముందు ఈ రికార్డు ఎకానా స్టేడియంలో 27 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన సునీల్ నరైన్ పేరిట ఉంది. హాఫ్ సెంచరీ తర్వాత కూడా ప్రభ్సిమ్రాన్ ఆగలేదు. కానీ, 11వ ఓవర్లో 69 పరుగులు చేసిన తర్వాత దిగ్వేష్ సింగ్ బౌలింగ్లో పెవిలియన్ చేరాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్లో ప్రభ్సిమ్రాన్ 3 సిక్సర్లు, 9 ఫోర్లు కొట్టాడు. వాటిలో అచ్చం లగాన్ సినిమాలో లాగా ఒక ఫోర్ ఉండడం గమనార్హం. నిజానికి, 8వ ఓవర్లో అతను రవి బిష్ణోయ్ వేసిన బంతికి ఆఫ్ స్టంప్ వైపు షఫుల్ అయ్యాడు. ఆ తర్వాత బిష్ణోయ్ అదే లైన్లో ఫుల్ టాస్ వేశాడు. దానిపై ప్రభ్సిమ్రాన్ సులభంగా స్కూప్ షాట్ ఆడి ఫోర్ కొట్టాడు. ఈ షాట్ లగాన్ సినిమా లాగానే ఉంది. వ్యాఖ్యాతలు కూడా దీనిని ప్రస్తావించారు. ఈ మ్యాచ్లో పంజాబ్ తరపున ప్రభ్సిమ్రాన్ సింగ్ అతిపెద్ద హీరోగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్ జట్టు విజయాన్ని ఎంతో ఈజీ చేసింది. 172 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కేవలం 98 బంతుల్లోనే ఛేదించింది. అయితే, ఇదంతా ప్రీతి జింటా ఆత్మవిశ్వాసం ఫలితమే. అయితే, జట్టు ఓనర్ ప్రీతి జింటా మాత్రం అతనిపై నమ్మకం వ్యక్తం చేసి వరుసగా 6 సీజన్ల పాటు అతనిని జట్టులో ఉంచింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీ దిగ్గజాలను విడుదల చేసింది. కానీ, ప్రీతి జింటా అతన్ని రూ. 4 కోట్ల ధరకు రిటైన్ చేసుకుంది. నేడు ప్రభ్సిమ్రాన్ ఆమె నమ్మకాన్ని నిలబెట్టాడు. దీంతో ప్రీతిజింటా హగ్తో విషెస్ తెలిపింది.



# లఖ్నవూపై పంజాబ్ ఘన విజయం

**ఐపీఎల్ 18వ సీజన్లో పంజాబ్ కింగ్స్కు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మంగళవారం లఖ్నవూతో జరిగినమ్యాచ్లో పంజాబ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదటన లఖ్నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని పంజాబ్ 16.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ప్రభ్సిమ్రన్ సింగ్ (69), శ్రేయస్ అయ్యర్ (52లి) అర్ధ శతకాలు బాదారు.**

శ్రేయస్ అయ్యర్ సిక్స్ కొట్టి మ్యాచ్ను ఫినిష్ చేయడం వల్ల హాఫ్ సెంచరీ అందుకున్నాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన లఖ్నవూ బ్యాటర్లలో నికోలస్ పూరన్ (44బీ 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్లు) బాది టాస్ స్కోరర్ గా నిలిచాడు. ఆయుష్ బదోని (41బీ 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్లు) రాణించాడు. ఓపెనర్ మార్క్రమ్ (28) ఫర్వాలేదనిపించాడు. అబ్దుల్ సమద్ (27), డేవిడ్ మిల్లర్ (19) పరుగులు చేశారు. మిచెల్ మార్ష్ (0), రిషభ్ పంత్ (2) తేలిపోయారు. ఇక పంజాబ్ బౌలర్లలో అర్ష్దీప్ సింగ్ 3, ఫెర్గూసన్, మ్యాక్స్వెల్, మార్కో యాన్సెన్, చాహల్ తలో వికెట్ తీశారు. లఖ్నవూ విధించిన టార్గెట్ను పంజాబ్ కింగ్స్ సునాయాసంగా చేధించింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(8) తేలిపోయినా- ప్రభ్సిమ్రన్ సింగ్ విధ్వంసకర బ్యాటింగ్ చేశాడు. లక్ష్యాన్ని మరింత చిన్నగా మార్చేశాడు. మరోవైపు శ్రేయస్ అయ్యర్ కూడా కలిసి లఖ్నవూ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి ఓవర్లోనే ఫోర్, సిక్స్ బాది హిట్టింగ్ మొదలు పెట్టాడు. అనంతరం ధనాధన్ బౌండరీలు బాదేశాడు. ఈ క్రమంలో 23 బంతుల్లోనే ప్రభుసిమ్రన్ సింగ్ అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మరోవైపు శ్రేయస్ కూడా బ్యాట్కు ఝులిపించడం వల్ల పంజాబ్ కింగ్స్ 9.1 ఓవర్లలోనే 100 పరుగులు చేసింది. ప్రభు సిమ్రన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు.

# స్టేట్ టీమ్ నుంచి మారాలనుకుంటున్న యశస్వి

## ముంబయి క్రికెట్ అసోసియేషన్ కు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరుతూ లేఖ




భారత జట్టులో సంచలన ప్లేయర్ యశస్వి జైస్వాల్. ఓపెనర్గా దూకుడైన బ్యాటింగ్తో ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శిస్తుంటాడు. అయితే ఈ భారత యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ కీలక నిర్ణయం తీసకున్నాడు. దేశవాళీ క్రికెట్ లో తన స్టేట్ టీమ్ నుంచి మారాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ముంబయి క్రికెట్ అసోసియేషన్ కు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరుతూ లేఖ రాశాడు."మా నుంచి అతడు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరాడు. గోవాకు మారాలనుకుంటున్నట్లు తెలిపాడు. ఇది అతడి వ్యక్తిగత నిర్ణయం." అని ఎమ్సీఏ తెలిపింది. అలానే జైశ్వాల్ కు దగ్గరగా ఉన్న ఓ ప్రతినిధి కూడా ఈ విషయాన్ని కన్ఫామ్ చేశారు. కాగా, 2025-26 సీజన్ లో జైశ్వాల్ గోవా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తాడని సమాచారం అందింది.టీమిండియా క్రికెటర్లందరూ అంతర్జాతీయ మ్యాచులు లేని సమయంలో కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గత సీజన్ లో ముంబయి జట్టు తరపున ఆడిన జైశ్వాల్.. రంజీ ట్రోఫీలో జుమ్ము కశ్మీర్ తో జరిగిన మ్యాచులో ఆడాడు. ఆ మ్యాచులో 4,26 పరుగులు చేశాడు. 17ఏళ్ల వయసులో ముంబయి జట్టులోకి వచ్చిడా యశస్వి. 2018-19 సీజన్ లో ముంబయి జట్టు తరపున రంజీ ట్రోఫీ అరంగేట్రం చేశాడు. 2022 సీజన్లో కేవలం మూడు మ్యాచుల్లోనే 83 సగటుతో 498 పరుగులు సాధించాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోరు 181. ఆ సీజన్ లో ముంబయి ఫైనల్కు చేరడంలో కీలక పాత్ర కూడా పోషించాడు. 2019-20లో విజయ్ హజారే ట్రోఫీలో డబుల్ సెంచరీ బాది అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ క్రమంలోనే టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి మంచి ప్లేయర్ గా పేరు గాంచాడు. టెస్టుల్లోనూ సూపర్ ఓపెనర్గా అవతరించాడు.

# పంత్ పై గోయెంకా సీరియస్

## పంజాబ్ చేతిలో ఘోర ఓటమితో చురకలు



మంగళవారం లఖ్నవూ సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో ప్రస్తుత సీజన్లో పంజాబ్ వరుసగా రెండో విజయం నమోదు చేయగా, లఖ్నవూకు మూడు మ్యాచ్ల్లో రెండో ఓటమి. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం లఖ్నవూ కెప్టెన్ రిషభ్ పంత్ ఆ ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా మధ్య సంభాషణ వైరల్గా మారింది. ఈ ఇద్దరి మధ్య చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారింది. తాజా ఓటమి తర్వాత పంత్ పట్ల సంజీవ్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంత్ను మైదానంలో అందరిముందే జట్టు ఓటమికి గల కారణాలు అడిగినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల్లో కనిపిస్తోంది. దీంతో లఖ్నవూ ప్రదర్శన పట్ల సంజీవ్ సంతృప్తిగా లేరని, అందకే పంత్ను సీరియస్ మందలించారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అంతేకాకుండా అతడనికి బాగా తిట్టి ఉంటాడని అభిప్రాయపడుతున్నారు.అయితే జట్టు ఓటమి పట్ల సంజీవ్ ఇలా ప్రవర్తించడం కొత్తేమీ కాదు. గతేడాది సన్రైజర్స్ హైదరాబాద్తో లఖ్నవూ ఓడిన తర్వాత అప్పటి కెప్టెన్ రాహుల్ పట్ల కూడా సంజీవ్ ఇలాగే ప్రవర్తించారు. మైదానంలో అందరిముందే రాహుల్పై కోపం ప్రదర్శించారు. అప్పట్లో ఈ వీడియో ఫుల్ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి తమ కెప్టెన్తో ఇలా సీరియస్గా మాట్లాడడం వల్ల 'అప్పటి సీన్ రీ క్రియేషన్ చేశారు' అంటు నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.



# అంటూ అమ్రీష్ పురి అడ్వైజ్ చేయడం జరిగింది.

'ఆదిత్య 369' సినిమాకు సీక్వెల్ రావాలని అభిమానులు, తెలుగు సినీ ప్రేక్షకులు ఎప్పటినుంచో కోరుకుంటున్నారు.దీనిపై మీరేం చెబుతారు..?

సింగీతం : 'ఆదిత్య 369' సినిమాకు సీక్వెల్ స్టోరీ బాలకృష్ణ గారికి చెప్పాను. స్క్రిప్ట్ ను సైతం రెడీ చేశాము. మొట్టమొదట 'ఆదిత్య 369' సీక్వెల్ తో బాలకృష్ణ గారు వాళ్ల అబ్బాయిని ఇంట్రడ్యూస్ చేయాలని అనుకున్నారు. అనౌన్స్‌మెంట్ కూడా చేశారు. అయితే కుదరల్లేదు. కానీ బాలకృష్ణ గారు మాత్రం ఎప్పటికైనా సీక్వెల్ చేయాలని అంటుంటారు. అది ఎప్పుడు అవుతుందన్నది దైవ నిర్ణయం.

ఇప్పుడు మీరు టైమ్ మెషిన్ ఎక్కితే ఏ కాలానికి వెళ్లాలనుకుంటారు?

సింగీతం : (నవ్వులు) ఇప్పుడు నాకు 93 ఏళ్లు. నేను జీవితంలో నేర్చుకుంది ఏంటంటే.. మొన్నటికన్నా నిన్న గొప్పది. నిన్నటి కన్నా ఇవాళ గొప్పది. పాత కాలం ఎంత బాగుండేదో అని అందరూ అంటుంటారు. కానీ నాటి మ్యూజిక్‌ను ఇప్పుడు వినమంటే వినరు. అది బాగా లేదనే కదా అందరం ముందుకు వెళ్తున్నాం. నాకేంటంటే.. నిన్న, మొన్న కన్నా ఇవాళ ఇప్పుడు మీతో మాట్లాడటం చాలా ఆనందంగా ఉంది. సో.. బ్యాక్‌కు వెళ్లడమనేది నాకు ఇష్టం లేదు. ఒక్క సెకండ్ కూడా వెనక్కి వెళ్లలేను. ఎందుకంటే అదంతా అయిపోయింది. ఇప్పుడు ఎలా ఉన్నాం? ఏం చేస్తున్నాం? అన్నది చాలా ముఖ్యం. ఇక ఫ్యూచర్‌కు వెళ్లామంటే.. అది తిరిగి మన లైఫ్‌లోకి వచ్చినప్పుడు థ్రిల్ పోతుంది. కాబట్టి, పాస్ట్ మరియు ఫ్యూచర్ గురించి ఆలోచించకుండా ప్రస్తుతం ఉన్న క్షణాన్ని ఆస్వాదిస్తూ జీవించాలి. 93 సంవత్సరాల వయసులో ఇదే నా ఫిలాసఫీ.

# అద్భుత చిత్రరాజం..ఆదిత్య 369

అప్పట్లో ఆదిత్య-369 అద్భుత విజయం సాధించింది. అంతేకాదు మంచి సినిమాగా నిలిచింది.దర్శకుడు సింగీతం ఖాతాలో హిట్ పడింది. ఆయన ప్రతిభన్ మరోమరాఉ చాటింది. ఈ సినిమా గురించి ... ఇదేం నేపథ్యంఅని అప్పట్లో చాలామంది సందేహించారు. సినిమా విడుదలై, ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. దాదాపు 34 ఏళ్ల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అధునాతన సాంకేతిక విలువలతో ఈ నెల 4న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నాటి విశేషాలు పంచుకున్నారు. హాలీవుడ్ మూవీ 'బ్యాక్ టు- ది ఫ్యూచర్' స్ఫూర్తితో 'ఆదిత్య 369' తీశానని అనడాన్ని తిప్పికొట్టారు. ది టైమ్ మిషన్' నవలను తాను కాలేజీ రోజుల్లోనే చదివానని, అందులోని ఆసక్తికర అంశాల గురించి స్నేహితులతో చర్చించేవాడిని. డైరెక్టర్‌ని అయిన తర్వాత ఆ కాన్సెప్టుతో సినిమా చేస్తే బాగుంటుందనిపించింది. ఓ సారి విమాన ప్రయాణం చేస్తుండగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో నా ఆలోచన చెప్పా. ఎంతో ఉత్సాహం చూపిన ఆయన 'ఐడియా బాగుంది. తప్పకుండా చేద్దాం' అని అన్నారు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలకు ఆయనే ఈ కథ వినిపించారు. కానీ, వారికి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్టు అర్థం కాలేదు. ఇదేదో ఫాంటసీ సినిమా అనుకున్నారు. కథపై నమ్మకం ఉన్న ఎస్పీబీ పట్టు వదలకుండా.. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌ను సంప్రదించారు. ఆయనకు బాగా నచ్చడంతో సినిమా పట్టాలెక్కింది. హీరో పాత్రకు ముందు నుంచీ బాలకృష్ణనే అనుకున్నాం. స్టోరీ విన్న వెంటనే ఆయన నటించేందుకు అంగీకరించారు. హీరోయిన్‌గా విజయశాంతి బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ అనుకున్నారు. డేట్స్ సర్దుబాటుకాకపోవడంతో ఆమె నటించలేకపోయారు. ఓ దర్శకుడు మోహిని గురించి చెప్పగా.. ఆడిషన్ చేసి కథానాయికగా ఆమెను ఎంపిక చేశాం. బాలీవుడ్ నటుడు టీనూఆనంద్‌ను ప్రొఫెసర్ పాత్రకు తీసుకున్నామని అన్నారు. టైటిల్ విషయంలో కృష్ణప్రసాద్ ఏమైనా అనుకుని ఉండొచ్చుగానీ నేను ముందు నుంచీ 'ఆదిత్య' పేరునే ఫిక్స్ అయ్యా. అలా 'ఆదిత్య 369' అయిందని సింగీతం వివరించారు.



# కమిటీ కుర్రోళ్లు' సెన్సేషనల్ హిట్ తర్వాత సంగీత్ శోభన్ హీరోగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై మరో సినిమాను నిర్మిస్తోన్న నిహారిక కొణిదెల

ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేశారు. ఈ సినిమాలో నటించిన నటీనటుల్లో ఎక్కువ మంది కొత్తవారే కావటం విశేషం.

తాజాగా నిహారిక తన నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రెండో చిత్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు రానున్న రోజుల్లో వెల్లడికానున్నాయి.

ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా.. సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు.




తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా ఆంగేట్రం చేస్తున్నారు. ఇక సంగీత్ శోభన్ విషయానికి వస్తే 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో ప్రధాన పాత్రలో నటించారు.

ఈ చిత్రానికి మానస శర్మ కథను అందించగా మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. నిహారిక కొణిదెల నిర్మిస్తోన్న ఈ చిత్రానికి సురేంద్ర కుమార్ నాయుడు – ఫణి కందుకూరి (బియాండ్ మీడియా) పిఆర్వోగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారు.

# 'చైనా పీస్' నుంచి వాలీగా నిహాల్ కోధాటి ఇంటెన్స్ ఫస్ట్ లుక్ రిలీజ్

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు,



రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. మేకర్స్ ఈ రోజు వాలి పాత్రలో నిహాల్ కోధాటి ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. నిహాల్ ని ఇంటెన్స్ లుక్ లో ప్రజెంట్ చేసి ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ ఆసక్తిని పెంచింది.ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ సురేష్ రగుతు అందిస్తుండగా సంగీతం కార్తీక్ రోడ్రిగ్జ్ సమకూరుస్తున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్.ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ఈ సమ్మర్ లో ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే కంప్లీట్ ఎంటర్‌టైనర్: డైరెక్టర్స్ నితిన్ & భరత్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ దుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా దర్శకులు నితిన్, భరత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?

–మేము టెలివిజన్లో డిఫరెంట్ షోస్ చేశాం. అప్పటినుంచి ప్రదీప్ గారు పరిచయం. ఆయన ఫస్ట్ సినిమాకి చివర్లో ఒక ప్రమోషన్ సాంగ్ షూట్ చేయాల్సి వచ్చింది. అది మాకు ఎక్సయిటింగ్ గా అనిపించింది. ప్రదీప్ గారితో



చాలా క్రియేటివ్ థాట్స్ షేర్ చేసుకుంటాం. ఒకసారి ఈ ఐడియా చెప్పాము. బావుందన్నారు. తర్వాత బౌండ్ స్క్రిప్ట్ చేసి మొత్తం నరేషన్ ఇచ్చాం. ఆయనకు నచ్చింది. అలా ఈ మూవీ స్టార్ట్ అయింది.

అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి పవన్ కళ్యాణ్ గారి టైటిల్ కదా.. ఈ సినిమాకి ఎంత జస్టిఫికేషన్ గా ఉంటుంది?

–ఈ సినిమాకి ఈ టైటిల్ యాప్ట్ అవుతుంది కాబట్టే తీసుకున్నాను. ఇది పవన్ కళ్యాణ్ గారి టైటిల్. కచ్చితంగా పబ్లిసిటీ పరంగా ప్లస్ అవుతుంది. అయితే ఈ యాప్ట్ గా ఉండడం వల్లనే ఈ టైటిల్ ని తీసుకోవడం జరిగింది.

టీవీ నుంచి సినిమాలకి రావడం ఈ జర్నీ ఎలా ఉంది?

–ఇది బ్యూటిఫుల్ జర్నీ. టెలివిజన్ డిఫరెంట్, మూవీ డిఫరెంట్. ఫిక్షన్ కి నాన్ ఫిక్షన్ కి చాలా తేడా ఉంటుంది. మేము ఫిక్షన్ కి అసిస్టెంట్ డైరెక్టర్స్ గా కూడా పనిచేయలేదు. నాన్ ఫిక్షన్ లో జడ్జిమెంట్ ఈజీగా తెలుస్తుంది. కానీ సినిమా అలా కాదు.. ఒక్కొక్క సీన్ ఒక్కొక్క టైంలో ఒక్కొక్క పరిస్థితిలో షూట్ చేయాల్సి వస్తుంది. దాన్ని రియాక్షన్ ఎలా ఉంటుందో సినిమా రిలీజ్ అయినంత వరకు అర్థం కాదు. అయితే మాకు చాలా మంచి టీం ఉంది. మా డిఓపి బాల్ రెడ్డి గారు, మ్యూజిక్ రదన్ చాలా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. చాలా బాగా సపోర్ట్ చేశారు. మంచి టీం వర్క్ తో సినిమాని అద్భుతంగా చేసాం.

మీరు స్కిట్స్ ఎక్కువ చేసేవారు కదా.. దాని నుంచి ఏమైనా తీసుకున్నారా?

–ప్రతి స్కిట్ ఒక కథ. అయితే సినిమా కొంచెం పెద్ద కథ. ఇందులో కామెడీ అంతా కూడా చాలా సిచువేషనల్ గా ఉంటుంది. చాలా ఆర్గానిక్ గా ఉంటుంది. ఇందులో సిచువేషన్ కామెడీ ఎక్కువగా ఉంటుంది, ఇది ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ లాగా ఉంటుంది.

–బ్రహ్మానందం గారు. సత్య గారు పాత్రలన్నీ కథలో ఆర్గానిక్ గా ఉంటాయి. ఆ పాత్రలని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు.

హీరోయిన్ దీపిక పిల్లి క్యారెక్టర్ గురించి?

–ఒక తెలుగు అమ్మాయితో ఈ క్యారెక్టర్ ని చేయించాలనుకున్నాం. దానికి తగ్గట్టే ఆడిషన్ చేసాం. ఆ పాత్రకు తను పర్ఫెక్ట్ గా ఫిట్ అయింది. తన క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది.

మైత్రి మూవీ మేకర్స్ కి చూపించి రిలీజ్ చేస్తున్నారా?

–మైత్రి మూవీ మేకర్స్ సినిమాని చూశారు. వారికి సినిమా చాలా నచ్చింది. సినిమాలో చాలా పొటెన్షియల్ ఉందని చెప్పారు. ఇది సమ్మర్ కి రావాల్సింది సినిమా అని వారే రిలీజ్ డేట్ ఆలోచించి ఫిక్స్ చేశారు. వారే మా ఫస్ట్ ఆడియన్స్. వారి రియాక్షన్ చూసిన తర్వాత మాకు చాలా ఆనందంగా అనిపించింది.

–ఈ సమ్మర్ లో ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. ఖచ్చితంగా అందరిని ఎంటర్టైన్ చేస్తుంది.

నిర్మాతల సపోర్ట్ గురించి ?

–ప్రదీప్ గారి ఫ్రెండ్స్ అందరూ కలిసి చేశారు. నిర్మాతల నుంచి చాలా సపోర్ట్ వుంది. మేము అడిగినదంతా ఇచ్చారు.

రధన్ మ్యూజిక్ గురించి?

–రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో మంచి డాన్స్ నంబర్స్ ఉన్నాయి. ప్రదీప్ గారు చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. తనని డిఫరెంట్ గా ప్రొజెక్ట్ చేసాము. రధన్ గారు సినిమా సోల్ కి తగ్గ మ్యూజిక్ ఇచ్చారు. కథకి చాలా పర్సనల్ గా కనెక్ట్ అయి మ్యూజిక్ చేశారు. అలాగే శేఖర్ మాస్టర్ గారి కొరియోగ్రఫీకి మంచి రెస్పాన్స్ వచ్చింది.

డైరెక్టర్స్ గా నెక్స్ట్ ప్రాజెక్ట్స్ చేస్తున్నారా?

–కొన్ని కాన్సెప్ట్స్ ఉన్నాయి. రిలీజ్ తర్వాత వాటి గురించి ఆలోచించాలి.

# దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు చేతుల మీదుగా డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య, ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ గ్లోబల్ మూవీ "ఫణి" మోషన్ పోస్టర్ లాంఛ్

టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ "ఫణి". ఈ థ్రిల్లర్ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు & ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్ లో నటిస్తున్నారు. మహేశ్ శ్రీరామ్ కీ రోల్ చేస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, ఇతర ప్రపంచ భాషల్లో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. ఈ రోజు హైదరాబాద్ లో ఘనంగా జరిగిన ఈవెంట్ లో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు చేతుల మీదుగా "ఫణి" సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ – ఆదిత్య అంటే సూర్యుడు. సూర్యుడు అన్ని దేశాల్లో ఉదయిస్తాడు. అలా "ఫణి" సినిమాను గ్లోబల్ మూవీగా రూపొందిస్తున్నారు వీఎన్ ఆదిత్య. ఆదిత్య నా దగ్గర



పనిచేయలేదు. కానీ నాకు ఇష్టమైన వాడు. అతను కొత్త వాళ్లతో సినిమా చేయగలడు, స్టార్స్ తోనూ రూపొందించగలడు. వారి సోదరి మీనాక్షి నిర్మాణంలో "ఫణి" సినిమా చేస్తున్నాడు. కేథరీన్ అంటే సరైనోడులో ఎమ్మెల్యే గుర్తొస్తుంది. ఈ సినిమాలో ఎలాంటి రోల్ లో కనిపిస్తుందనే అనేది ఆసక్తి కలిగిస్తోంది. ఈ మూవీ టీమ్ అందిరికీ ఆల్ ది బెస్ట్. "ఫణి" సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

మూవీ ప్రెజెంటర్ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ – "ఫణి" సినిమా మేకింగ్ టైమ్ లో మా టీమ్ అందరిలో ఒక మంచి అనుబంధం ఏర్పడింది. మిగతా ఏ సినిమాకూ దొరకని సంతోషం ఈ చిత్రంతో కలిగాయి. మా మీనాక్షి గారు మిగతా టీమ్ అంతా హ్యాపీగా మూవీ చేశాం. "ఫణి" సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది. త్వరలోనే థియేటర్స్ ద్వారా ఘనంగా మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు.

కో ప్రొడ్యూసర్ శాస్త్రి అనిపిండి మాట్లాడుతూ – ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ లో కో ప్రొడ్యూసర్ గా వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఇందాక పద్మనాభరెడ్డి గారు చెప్పినట్లు డల్లాస్ లో మా ప్రొడక్షన్ ను అనౌన్స్ చేశాం. మూవీ ప్రొడక్షన్ ఎక్స్‌పీరియన్స్ సంతోషంగా ఉంది. మా బ్యానర్ లో మరిన్ని మూవీస్ ప్రొడ్యూస్ చేయాలనే ఆలోచనలో ఉన్నాం. అన్నారు.

ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ డా.మీనాక్షి అనిపిండి మాట్లాడుతూ – ఈ రోజు మా "ఫణి" మూవీ మోషన్ పోస్టర్ రాఘవేంద్ర రావు గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ లో ఫస్ట్ మూవీగా "ఫణి" సినిమాను నిర్మించాం. మొదట్లో చిన్న చిత్రంగా మొదలుపెట్టినా ఆ తర్వాత గ్లోబల్ మూవీగా తయారైంది. మా అన్నయ్య వీఎన్ ఆదిత్య సినిమాలు థియేటర్స్ లో చూడటమే నాకు తెలుసు. ఇలా వేదిక మీద మాట్లాడటం మొదటిసారి. "ఫణి" సినిమాలో కేథరీన్ నటనకు నేషనల్ అవార్డ్ వస్తుంది. ఆమె చేసిన ప్రతి సన్నివేశం చూస్తున్నప్పుడు మాలో కలిగిన ఫీలింగ్ ఇదే. ఈ చిత్రంలో కేథరీన్ తో పాటు పాము క్యారెక్టర్ కీలకంగా ఉంటుంది. పామును కూడా మా అన్నయ్య ఆడిషన్ చేసే తీసుకున్నాడు. మహేశ్ శ్రీరామ్ మా ఫ్యామిలీ మెంబర్ లాంటివాడు. మా సంస్థలో మరిన్ని మూవీస్ నిర్మించాలని అనుకుంటున్నాం. మీ అందరి సపోర్ట్ దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు.

రైటర్ పద్మ మాట్లాడుతూ – "ఫణి" సినిమా కోసం వీఎన్ ఆదిత్య గారు పిలిచినప్పుడు రోమ్ కామ్ స్టోరీ గానీ లవ్ స్టోరీగాని చెబుతారని అనుకున్నా. కానీ ఆయన పాము కథ వినిపించారు. ఈ కథలో ఒక బ్యూటిఫుల్ ఇంటెన్షన్ ఉంది. ఈ భూమి మనదే కాదు ప్రకృతిది కూడా అనే మంచి పాయింట్ ఈ కథలో చెబుతున్నాం. కేథరీన్ అందంగా ఉండటమే కాదు అందంగా నటించింది. మా టీమ్ అందరూ "ఫణి" సినిమా కోసం ప్యాషనేట్ వర్క్ చేశారు. అన్నారు.

నటుడు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ – ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ కష్టాల్లో ఉన్నప్పుడు పాము సినిమాలు వచ్చి వారికి సక్సెస్ ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఏవీఎం వారికి నోము, ఎంఎస్ రాజు గారికి దేవి..ఇలా వీఎన్ ఆదిత్య గారికి ఈ ఫణి సినిమా మంచి విజయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నా. ఇదొక మంచి కథ. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుండటం సంతోషంగా ఉంది. అన్నారు.

హీరో మహేశ్ శ్రీరామ్ మాట్లాడుతూ – "ఫణి" సినిమాలో అవకాశం కోసం దర్శకుడు వీఎన్ ఆదిత్య గారు సంప్రదించినప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. ఈ సినిమాతో నేను తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తుండటం సంతోషంగా ఉంది. మా నేటివ్ ప్లేస్ హైదరాబాద్. ప్రస్తుతం హాలీవుడ్ లో మోడలింగ్, మూవీస్ చేస్తున్నాను. "ఫణి" సినిమాలో నటించడం సొంత ఇంటికి వచ్చినట్లుంది. ఈ సినిమాలో కేథరీన్ గారితో కలిసి నటించడం మర్చిపోలేను. ఆమె చాలా మంచి కోస్టార్. ప్రొడ్యూసర్ మీనాక్షి గారు, ఇతర వండర్ ఫుల్ టీమ్ తో వర్క్ చేసే అవకాశం ఈ చిత్రంతో దక్కింది. "ఫణి" సినిమాను మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ కేథరీన్ ట్రెసా మాట్లాడుతూ – "ఫణి" సినిమా మోషన్ పోస్టర్ లాంఛ్ చేసిన డైరెక్టర్ రాఘవేంద్రరావు గారికి థ్యాంక్స్. ఆయన మా టీమ్ ను ప్రోత్సహించేందుకు ఇక్కడికి వచ్చారు. "ఫణి" సినిమా కోసం ఆదిత్య గారు నన్ను అప్రోచ్ అయినప్పుడు పాములంటే నాకు భయం, పాముతో నేను చేయాల్సిన సీన్స్ అన్నీ సీజీలో చేయాలని రిక్వెస్ట్ చేశాను. ఆయన సరే అన్నారు. అయితే షూటింగ్ చివరలో పాము కాంబినేషన్ లో నాతో సీన్స్ చేయించారు. ఒకసారి సీన్ కంప్లీట్ అయ్యేసరికి పాము నా ముఖానికి దగ్గరగా ఉంది. నా ఫీలింగ్ ఎలా ఉంటుందో ఊహించుకోండి. వీఎన్ ఆదిత్య గారు ప్రతిసారీ జానర్ మార్చి కొత్తగా ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి తరహా సినిమా నేను ఇప్పటిదాకా చేయలేదు. మా సినిమాలో వివిధ దేశాల ఆర్టిస్టులు నటించారు. ప్రొడ్యూసర్ మీనాక్షి గారికి ఈ సినిమా మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నా. మే నెలలో మా "ఫణి" చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

డైరెక్టర్ డా.వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ – నేను ఎప్పుడు యూఎస్ వెళ్లినా నా సోదరి మీనాక్షి, బావగారు శాస్త్రి గారి ఇంట్లో ఉంటాను. అక్కడి నుంచే వేరే స్టేట్స్ కు వెళ్తుంటాను. ఎన్నోసార్లు మేము కలిసినా కలిసి సినిమా చేయాలనే ఆలోచన రాలేదు. వారు తమ ఓ.ఎం.జీ సంస్థలో నాతో సినిమా చేస్తానన్నప్పుడు నాకు మొదటిసారి భయమేసింది. వేరే ప్రొడ్యూసర్స్ ప్రిపేర్ అయి ఇండస్ట్రీకి వస్తారు. వీళ్లు మాత్రం కేవలం నన్ను చూసి ప్రొడక్షన్ లోకి వస్తున్నారు. దాంతో నేనే మొత్తం ప్రిపరేషన్ చేశాను. ఇందాక మీనాక్షి చెప్పినట్లు "ఫణి" సినిమా చిన్న చిత్రంగా మొదలుపెట్టాం. ఆ తర్వాత కేథరీన్ గారు ఒప్పుకోవడంతో మరో స్థాయికి వెళ్లింది. అలా చివరకు గ్లోబల్ మూవీగా మారింది. కేథరీన్ మా సినిమాను ఒప్పుకున్నప్పటి నుంచి ఇప్పటిదాకా ఎంతో డెడికేటెడ్ గా వర్క్ చేస్తోంది. వర్క్ షాప్స్ లోనూ పాల్గొంది. మహేశ్ శ్రీరామ్ కూడా అలాగే కోపరేట్ చేస్తున్నాడు. మా టీమ్ ప్యాషనేట్ గా "ఫణి" మూవీకి పనిచేస్తోంది. త్వరలోనే "ఫణి" చిత్రాన్ని గ్రాండ్ గా మీ ముందుకు థియేట్రికల్ రిలీజ్ ద్వారా తీసుకొస్తాం. అన్నారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditiames@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756